
epaper.prajakalam.in
www.prajakalam.in
ఎడిటర్: కలకొండ రామకృష్ణ
ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
ఆదివారం | 10-05- 2026 సంపుటి: 17, సంచిక : 38, నిజామాబాద్, పేజీలు : 12, వెల : 3/-






## బీసీలకు న్యాయం జరిగే వరకు

# నా పోరాటం ఆగదు




- దేశం మొత్తం తిరుగుతా..
- బీసీలకు మోదీ చేస్తున్న కుట్రలను ఎండగడుతా
- బీసీ లెక్కలపై స్పష్టమైన నిర్ణయం తీసుకున్నాకనే..
- ప్రధాని మోదీ తెలంగాణలో అడుగుపెట్టాలి
- ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తున్నప్పుడు..
- బీసీలను ఎందుకు విస్మరిస్తున్నారు
- జనగణలో బీసీల కోసం ఒక కాలమ్ చేర్చాలి
- మహిళా రిజర్వేషన్ బిల్లులో..
- బీసీలకు సబ్ కోటా ఎందుకు ఇవ్వడం లేదు
- ప్రభుత్వ సలహాదారు, పీసీసీ మజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు
- బీసీ కులగణన కోసం అమరణ నిరహార దీక్షకు దిగిన వీహెచ్
- వీహెచ్ దీక్షకు మద్దతు తెలిపిన వివిధ పార్టీలు, బీసీ, ప్రజా సంఘాలు




**హైదరాబాద్, మే 9 (ప్రజా కలం ప్రతినిధి)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓబీసీలకు మోసం చేస్తుందని ప్రభుత్వ సలహాదారు, పీసీసీ మాజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు మండిపడ్డారు. బీసీలపై




నిర్ణయం తీసుకున్న తర్వాతే మోడీ తెలంగాణకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోదీ బీసీలకు చేస్తున్న మోసం, కుట్రను ఎండగట్టేందుకు దేశం మొత్తం తిరుగుతానని ఆయన తెలిపారు. జనగణనలో భాగంగా బీసీల కుల గణన చేయాలని డిమాండ్‌చేస్తూ శనివారం ఉదయం పదిన్నర గంటలకు అంబర్పేటలోని తన నివాసంలో ఆమరణ నిరహరదీక్ష చేపట్టారు. వీహెచ్ చేపట్టిన దీక్షకు కాంగ్రెస్, సీపీఎం, తెలంగాణ జనస మితి, బీసీ రాజ్యాధికార పార్టీతో పాటు బీసీ సంఘాలు, వివిధ కుల సంఘాల నాయకు లు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. జనగణనలో బీసీల కాలం మెన్షన్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా బీసీ జనం పెరుగుతోందని, జనగణన ద్వారా మాకు న్యాయం చేయాలన్నారు. కుల గణనలో ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. బీసీలు మీకు కనబడటం లేదా.. అని వీహెచ్ ప్రశ్నించారు. ఓబీసీ గణన చేయాలని ఇప్పటికే ప్రధాని మోదీకి పలుమార్లు లేఖలు రాశామని, వాటికి సమాధానం రాలేదని తెలిపారు. బీసీల జనాభా మేరకు రిజర్వేషన్లు అమలు కావాలి, ఆ మేరకు ఉద్యోగ అవకా శాలు రావాలన్నారు. ఓబీసీ జనాభా లెక్కించే విధంగా తెలంగాణకు బీజేపీ ఎంపీలు కేం ద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. దేశాన్ని ముక్కలు చేయాలనే ఉద్దేశంతో బీజేపీ, మతపరంగా ముందుకు వెళ్తోంద న్నారు. మహిళా రిజర్వేషన్లలోనూ బీసీలకు కోట ఇవ్వలేదు.

దీనిపై మా కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్లో కొట్లాడరాని ఆయన గుర్తు చేశారు. బీసీలకు కూడా ఉద్యోగ, విద్యా రంగాల్లో సరైన వాటా దక్కా లని స్పష్టం చేశారు. బీసీల కులగ ణనపై స్పష్టమై న నిర్ణయం తీసుకున్న తర్వాతే ప్రధాని మోదీ తెలంగాణలో అడుగుపెట్టా లని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని వీహెచ్ హెచ్చ రించారు.


బీసీలకు న్యాయం జరిగే వరకు తన పోరాటం ఆగదన్నారు. వీహెచ్‌ని కలిసి మద్దతు తెలిపిన వారిలో ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వి. శ్రీనివాస్ గౌడ్, శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసుదనాచారి, టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, రాజ్ ఠాకూర్, బీసీ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, మేకపోతు నరేందర్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్, పీసీసీ లింగ్విస్టిక్ మైనార్టీ సెల్ నాయకులు రాజేశ్ కుమార్ అగర్వాల్, రాజీరెడ్డి, అంజన్బాబు, సంజీవ్ ముదిరాజ్, ఆర్. లక్ష్మణ్ యాదవ్, శంభుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.













దీక్ష చేస్తున్న బీసీ బిడ్డ వి.హనుమంతరావు వయస్సు(80), ఆరోగ్యపరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దీక్ష విరమించాలని సూచిస్తున్న అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య



జనగణనలో.. కులగణన డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం నుంచి పదిగంటలకు పైగా దీక్ష చేస్తున్న వి.హనుమంతరావుకి రాత్రి 7.30 గంటలకు వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు.




## వీహెచ్ దీక్షకు పాత్రికేయుల మద్దతు

బీసీ కులగణన కోసం ప్రభుత్వ సలహాదారు, పీసీసీ మాజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు వివిధ వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తు తోంది. ఈ సందర్భంగా ప్రజాకలం దినపత్రిక సంపాదకులు కలకొండ రామకృష్ణ, తెలంగాణ అసెంబ్లీ మీడియా కమీటీ మెంబర్ సుంచు అశోక్ దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు తెలిపారు. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగాలని ఆకాంక్షించారు.

### హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి

# దిశానిర్దేశం

మొదటి పేజీ తరువాయి...

ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో పనిచేస్తోందన్నారు. "హైదరాబాద్‌ను ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాం. కేవలం రోడ్ల విస్తరణతో సమస్య పరిష్కారం కాదు. బహుళ రవాణా మార్గాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది" అని స్పష్టం చేశారు. నగరంలోని కీలక కూడళ్లలో అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు, ఉపరితల రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వేగవంతమైన రవాణా సౌకర్యాల కోసం సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నామని చెప్పారు. పార్కింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని మూడు ప్రధాన విభాగాలుగా విభజించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు సీఎం వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని "కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE)"గా గుర్తించి సేవారంగ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఓఆర్ఆర్ వెలుపలి నుంచి రీజనల్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని "పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (PURE)"గా గుర్తించి పరిశ్రమలు, తయారీ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇక రీజినల్ రింగ్ రోడ్డు వెలుపలి ప్రాంతాన్ని "రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (RARE)"గా గుర్తించి వ్యవసాయం, పశు సంవర్ధక, అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. "తెలంగాణ రైజింగ్-2047" విజన్ డాక్యుమెంట్ ఆధారంగా రాష్ట్రాన్ని సమగ్ర ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మార్చేందుకు కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు.

హైదరాబాద్ నగరాన్ని కాలుష్య ముప్పు నుంచి కాపాడటానికి మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మూసీ నదిని కేవలం శుద్ధి చేయడమే కాకుండా, రివర్ ఫ్రంట్ అభివృద్ధి ద్వారా నగర సంస్కృతికి అనుసంధానం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం, పర్యాటకానికి అనుకూల వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. ఆర్టీసీలో ఈవీ బస్సులను ప్రవేశపెడుతున్నామని, కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచిత రెట్రో ఫిట్టింగ్ చేసి ఈవీ వాహనాలుగా మార్చే ప్రణాళికను అమలు చేస్తున్నామని చెప్పారు. దీని ద్వారా ఇంధన వినియోగం తగ్గడంతో పాటు నగర కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో హైదరాబాద్ తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణ, మూసీ పునరుజ్జీవం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీ సభ్యులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భారీ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని స్టాండింగ్ కమిటీని కోరింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును కమిటీ సభ్యులు విప్లవాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. హైదరాబాద్ నగర జీవన ప్రమాణాలను మార్చే సామర్థ్యం ఉన్న ఈ తరహా ప్రాజెక్టు దేశంలోనే అరుదైనదని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను కూడా కమిటీ అభినందించింది. అంతకుముందు స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహా ఇతర సభ్యులను ముఖ్యమంత్రి సత్కరించారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శకంగా రూపొందించిన "తెలంగాణ రైజింగ్--2047" విజన్ డాక్యుమెంట్‌ను కమిటీ సభ్యులకు అందజేశారు.

### ధరణి సమస్యల పరిష్కారానికే

# భూ భారతి ని తీసుకొచ్చాం

మొదటి పేజీ తరువాయి...

. అక్కడికక్కడే పరిష్కరించగల దరఖాస్తులను స్పాట్‌లోనే పరిష్కరిస్తూ, మరికొన్ని దరఖాస్తులను వారం రోజుల్లో, ఇంకొన్నింటిని నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ప్రతి దరఖాస్తు మూడు నెలల్లోపు పరిష్కారమయ్యేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

పాలేరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాలలో 14,700 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో అధికంగా ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, ఫించన్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యానికి సంబంధించిన దరఖాస్తులే ఉన్నాయని తెలిపారు.

గత పదేళ్ల పాలనలో పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన కూడా గత ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు, ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం లబ్ధిదారుల మహిళల బ్యాంకు ఖాతాల్లో ఎటువంటి పైరవీలు లేకుండా నేరుగా నిధులు జమ అయ్యేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు.

సొంతింటి కల నెరవేరుతుందనే నమ్మకం ప్రజల్లో పెరిగిందని, అందువల్ల ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం మే నెలాఖరు నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

ధరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకే సర్వే నంబర్‌లో కొంత భూమిని వివిధ ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేసినా, మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వంటి అనేక సమస్యలు తలెత్తాయని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికే భూ భారతినీ తీసుకొచ్చామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను పేదలకు భరోసా కలిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద కుటుంబా లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు.

రైతును రాజుగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. గత పాలకులు వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టారని, కానీ తమ ప్రభుత్వం రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని అన్నారు.

రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా కల్పించారు.

గతంలో పంట కొనుగోళ్లు చేయని ప్రతిపక్ష నాయకులు నేడు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ప్రసంగాలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసింది గత ప్రభుత్వమనే విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మంత్రి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అధికారులను ప్రజల మధ్యకు తీసుకువచ్చి సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యల పరిష్కారంపై నివేదికలు కూడా సమర్పిస్తున్నామని చెప్పారు.

లబ్ధిదారులు సుకన్య, ప్రియాంక లు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపులు పూర్తవుతున్నాయని, ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు కాలేదని, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ మల్లిక మహిళా సంఘానికి 63 వేల వడ్డీ సొమ్ము జమ చేసినట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఎంతో ఉపయోగపడుతున్నా యనీ ప్రియాంక తెలిపారు.

ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ఇవిధ గ్రామల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయ్‌కు లైన్ క్లియర్

మొదటి పేజీ తరువాయి...

గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

**కొత్త మంత్రివర్గంలో 9 మందికి అవకాశం**

చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది.

**వరుస ట్విస్టులతో...** ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ అపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది.

**కాంగ్రెస్‌కు పెద్దపీట**

టీవీకే మంత్రివర్గంలో కాంగ్రెస్‌కు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీకి చెందిన ఐదుగు రిలో ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు సమా చారం. మంత్రివర్గంలో సెంగోట్టియన్, ఆధవ్ అర్జున, ఆనంద్, అరుణ్ రాజ్, నిర్మల్ కుమార్, రాజ్‌మోహ న్‌లకు చోటు కల్పించనున్నారు. తదుపరి మంత్రివర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు చెందిన మరికొం దరిని క్యాబినెట్‌లో తీసుకుంటారని తెలుస్తోంది.

**120కి చేరిన సంఖ్యాబలం**

ఎన్నికల్లో టీవీకే 108 స్థానాల్లో గెలిచినప్పటికీ రెండు చోట్ల విజయ్ గెలవడంతో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. దీంతో టీవీకే బలం 107కు చేరింది. టీవీకేకు కాంగ్రెస్ (5), సీపీఐ (2), సీపీఎం (2), వీసీకే (2) మద్దతు ప్రకటించడంతో మెజారిటీకి అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల బలం ఆ పార్టీకి సమకూరింది. అయితే చివరి నిమిషంలో ఐయూఎంఎల్ సైతం టీవీకేకు బేషరుతుగా మద్దతు ప్రకటించింది. ఆ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేల బలం ఉంది. దీంతో 234 మంది సభ్యుల తమిళనాడు అసెంబ్లీలో టీవీకే బలం 120కి చేరింది. కాగా, మూడ్రోజుల్లోగా అసెంబ్లీలో టీవీకే బలనిరూపణ చేసుకోవాల్సి ఉంటుందని తెలుస్తోంది.

## భారత త్రివిధ దళాల నూతన అధిపతిగా లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి

మొదటి పేజీ తరువాయి...

వరుసగా మూడవసారి కూడా సీడీఎస్ పదవి ఆర్మీ విభాగానికే దక్కింది. దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సైనిక అనుభవం కలిగిన రాజా సుబ్రమణి, భారత సైన్యంలో అనేక కీలక బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించారు. 1985లో గర్వాల్ రైఫిల్స్‌లో కమిషన్ పొందిన ఆయన, అస్సాంలో ఉగ్రవాద వ్యతిరేక పోరాటాల్లో 16 గర్వాల్ రైఫిల్స్ విభాగానికి నాయకత్వం వహించారు. పశ్చిమ సరిహద్దులో భారత సైన్యానికి చెందిన అత్యంత కీలకమైన స్ట్రైక్ కోర్ కమాండర్‌గా, ఆర్మీ వైస్ చీఫ్‌గా, సెంట్రల్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా ఆయన సేవలు అందించారు. సరిహద్దుల్లో వ్యూహాత్మక సవాళ్లు ఎదురవుతున్న తరుణంలో ఆయన అనుభవం దేశానికి ఎంతో కీలకం కానుంది. నూతన సీడీఎస్ ముందు ప్రస్తుతం అనేక సవాళ్లు వేచి ఉన్నాయి. ముఖ్యంగా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ విభాగాలను ఏకీకృతం చేస్తూ థియేటర్ కమాండ్స్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాల్సి ఉంది. దీనితో పాటు, ఐరోపా, పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధాల కారణగా మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా భారత సాయుధ దళాలను ఆధునీకరించడం, అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి అంశాలపై ఆయన ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుంది. ఎన్ఎస్సీఎస్ నుంచి సీడీఎస్ పదవికి ఎంపిక కావడం ద్వారా వ్యూహాత్మక నిర్ణయాల్లో ఆయనకు ఉన్న పట్టు రక్షణ రంగానికి అదనపు బలం కానుంది. మరోవైపు, భారత నౌకాదళానికి కూడా నూతన సారథిని ప్రభుత్వం ఖరారు చేసింది. వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదుపరి నేవీ చీఫ్ గా నియమితులయ్యారు. ప్రస్తుతం నేవీ వైస్ చీఫ్‌గా పనిచేస్తున్న ఆయన, మే 31న రిటైర్ కానున్న అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ నిపుణుడైన స్వామినాథన్, గతంలో ఐఎన్ఎస్ విక్రమాదిత్య యుద్ధనౌకకు, వెస్ట్రన్ ఫ్లీట్‌కు కమాండర్‌గా పనిచేశారు. రక్షణ రంగంలోని ఈ కీలక మార్పులతో భారత భద్రతా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది. అజిత్ డోవల్, రాజా సుబ్రమణి మధ్య ఉన్న అనుబంధం కేవలం ఉన్నతాధికారుల మధ్య ఉండే సంబంధం మాత్రమే కాదు.

అది జాతీయ భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక బంధం. జాతీయ భద్రతా సలహాదారు గా డోవల్ దేశ రక్షణ వ్యూహాలను రచిస్తుంటే, ఆయన కార్యాలయంలో సైనిక సలహాదారుగా ఉన్న సుబ్రమణి ఆ వ్యూహాలకు సైనిక రూపాన్ని ఇస్తూ అత్యంత సన్నిహితంగా పనిచేశారు. గత సీడీఎస్ అనిల్ చౌహాన్ తరహాలోనే, డోవల్ పర్యవేక్షణలో దేశ భద్రతా సవాళ్లపై పూర్తి పట్టు సాధించిన వ్యక్తి కావడం వల్లే రాజా సుబ్రమణికి ఈ అత్యున్నత పదవి దక్కింది.

కీలకమైన భద్రతా నిర్ణయాల్లో డోవల్ నమ్మకస్తుడైన సలహాదారుగా గుర్తింపు పొందడమే సుబ్రమణి నియామకానికి ప్రధాన కారణమైంది.

# నేడు హైదరాబాద్‌కు ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి...

ఉన్న భారతీయ జనతా పార్టీ శ్రేణులు, ప్రధాని రాకకు పురస్కరించుకొని భారీ ఏర్పాట్లు చేశాయి. ఈ పర్యటన కేవలం రాజకీయ ప్రాధాన్యత కలిగింది. సుమారు 8వేల కోట్ల విలువైన అభివృద్ధి ఫలాలను తెలంగాణ ప్రజలకు అందించే లక్ష్యంతో సాగుతుంది. ప్రధాని మోదీ ఈ పర్యటనలో భాగంగా వివిధ కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలను కల్పించే అవకాశం ఉంది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వద్ద 2,360 కోట్లతో అభివృద్ధి చేయనున్న ఈ స్మార్ట్ సిటీకి ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఇది పారిశ్రామిక రంగంలో తెలంగాణకు కొత్త దిశకు చూపించనుంది. 3175 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న గూడెబెల్లూరు మహబూబ్‌నగర్ జాతీయ రహదారి పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేయనున్నారు. 611 కోట్లతో మల్లాపూర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్‌కు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. 1243 కోట్లతో పూర్తి చేసిన కాజీపేట-విజయవాడ ట్రిపులింగ్ పనులకు ప్రధాని జాతీకి అంకితం చేస్తారు.

వరంగల్ జిల్లలో 200 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ టెక్స్ టైల్ పార్క్ తెలంగాణ చేనేత, వస్త్ర రంగానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడానికి సహాయపడుతుంది. ప్రధాని మోడీ ఆదివారం మధ్యాహ్నం తెలంగాణకు చేరుకోనున్నారు. ఆయన పర్యటన అత్యంత పకడ్బందీగా సాగేలా అధికారులు షెడ్యూల్ ఖరారు చేశారు.

# సువేందు అనే నేను..

మొదటి పేజీ తరువాయి...

2026 ఎన్నికల్లో ఆయన రెండు చోట్ల నందిగ్రామ్, భవానీపూర్) పోటీ చేసి రెండింటిలోనూ గెలుపొందారు. ముఖ్యంగా మమతా బెనర్జీ సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లో ఆమెను 15,000 ఓట్ల మెజారిటీతో ఓడించడం ద్వారా తన సత్తా చాటారు.

ఏప్రిల్ 23 , 29 తేదీల్లో రెండు దశల్లో జరిగిన ఎన్నికలు బెంగాల్ ముఖచిత్రాన్ని మార్చేశాయి. మే 4న వెలువడిన ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ 207 స్థానాలతో ప్రభంజనం సృష్టించింది. టీఎంసీ కేవలం 80 స్థానాలకే పరిమితమై అధికారానికి దూరమైంది. బ్రాహ్మణులు, మహిళలు, గిరిజనులు, మతువాలు, యువత బీజేపీకి అండగా నిలవడంతో ఈ భారీ విజయం సాధ్యమైందని విశ్లేషకులు భావిస్తున్నారు. "సోనార్ బంగ్లా" (బంగారు బెంగాల్) నిర్మాణమే తమ లక్ష్యమని, అవినీతి రహిత పాలనను అందిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రకటించారు. నేటితో బెంగాల్ రాజకీయాల్లో సువేందు శకం అధికారికంగా ప్రారంభమైంది.

అఖండ విజయం.. చారిత్రాత్మక మార్పు

మొత్తం 294 స్థానాలకు గాను 207 స్థానాల్లో అఖండ విజయం సాధించి బీజేపీ చరిత్ర సృష్టించింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీని 80 స్థానాలకే పరిమితం చేసి, బెంగాల్ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయడంలో సువేందు అధికారి పోషించిన వ్యూహాత్మక పాత్ర సామాన్యమైనది కాదు. మమతా బెనర్జీకి ఒకప్పుడు అత్యంత నమ్మినబంటుగా, రవాణా, నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన సువేందు, పార్టీలో అంతర్గత విభేదాల వల్ల 2020లో బీజేపీలో చేరారు. అప్పటి నుండి బెంగాల్‌లో గ్రామస్థాయిలో బలమైన కేడర్‌ను నిర్మిస్తూ బీజేపీకి వెన్నెముకగా నిలిచారు.

బీజేపీ కార్యకర్తకు ప్రధాని పాదాబిశందనం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార వేడుకలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రదర్శించిన వినమ్రత అందరినీ ఆకట్టుకుంది. కోల్‌కతాలో జరిగిన ఈ కార్యక్రమంలో 98 ఏళ్ల వయసున్న బీజేపీ సీనియర్ కార్యకర్త మఖన్ లాల్ సర్కార్ పాదాలకు మోదీ నమస్కరించి, ఆయన్ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ భావోద్వేగ దృశ్యానికి అక్కడున్న వేలాది మంది కార్యకర్తలు, మద్దతుదారులు హర్షధ్వానాలు చేశారు. మఖన్ లాల్ సర్కార్‌కు పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. 1953లో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే ఉద్యమంలో భాగంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీతో కలిసి కశ్మీర్‌లో ఆయన అరెస్టయ్యారు. అలాంటి సీనియర్ నేత వేదిక వద్దకు వచ్చి పలకరించగానే, ప్రధాని మోదీ ఆయన కాళ్లకు నమస్కరించి గౌరవం చాటారు. పశ్చిమ బెంగాల్‌లో 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలుకుతూ, బీజేపీ తొలిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేసే ఈ చారిత్రక ఘట్టానికి హాజరయ్యేందుకు ప్రధాని మోదీ కోల్‌కతా వచ్చారు. బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్న ఆయనకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య, ముఖ్యమంత్రిగా నియమితులైన సువేందు అధికారి ఘనస్వాగతం పలికారు. 'జై శ్రీరామ్' నినాదాలతో మైదానం మారుమోగింది. అంతకుముందు ఓపెన్ టాప్ వాహనంలో ప్రధాని అభివాదం చేస్తూ వేదిక వద్దకు చేరుకున్నారు.

చంద్రబాబు శుభాభినందనలు

పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు సేవ చేసేందుకు పదవీ బాధ్యతలు స్వీకరించిన సువేందు అధికారి మంత్రి మండలి సభ్యులకు కూడా చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, ఆయన కన్న వికసిత్ భారత్ స్వప్నం స్ఫూర్తిగా కొత్త ప్రభుత్వం పనిచేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు, విశ్వాసంతో అధికారం చేపట్టిన సువేందు అధికారి ప్రభుత్వం విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన శుభాకాంక్షలను తెలియజేస్తున్నానని చంద్రబాబు వివరించారు కోల్ కతాలో జరిగిన సువేందు అధికారి ప్రమాణ స్వీకారోత్సవానికి సీఎం చంద్రబాబు కూడా హాజరయ్యారు. తాజాగా, సోషల్ మీడియాలోనూ బెంగాల్ నూతన సీఎంకు శుభాభినందనలు తెలిపారు.

ప్రజల విజయమన్న పవన్

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన సువేందు అధికారికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయాన్ని భారత ప్రజల విజయంగా పవన్ అభివర్ణించారు. ముఖ్యంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మించిన బెంగాల్ గడ్డపై, ఆయన ఆశయాలకు అనుగుణంగా బీజేపీ అధికారం చేపట్టడం ఒక గొప్ప నివాళి అని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాల పోరాటం తర్వాత లభించిన ఈ ఫలితం కార్యకర్తల కృషికి దక్కిన గౌరవమని కొనియాడారు. సరిహద్దు రాష్ట్రమైన బెంగాల్‌లో అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లు జాతీయ భద్రతకు ముప్పుగా మారాయని... సువేందు అధికారి నాయకత్వంలోని కొత్త ప్రభుత్వం ఈ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని ఆయన ఆశించారు. హింస, అరాచకాలకు తావులేకుండా పారదర్శకమైన పాలన సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది అని చెబుతూ.. అమిత్ షా, నితిన్ నబిన్, సమిక్ భట్టాచార్యలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## కటిక చీకట్లో కారు దీపం లాంటిది కాళేశ్వరం ప్రాజెక్టు

సిద్దిపేట : మేడిగడ్డ మరమ్మతులు చేతగాక, తమ్మిడిహట్టి వద్ద కాంగ్రెస్ డ్రామాలు. 150 మీటర్లకు ఒప్పందం జరిగితే కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో తట్టెడు మట్టైనా ఎందుకు తీయలేదు, కాంగ్రెస్ మంత్రులకు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదు..ఎవరికి తోచినట్లు వాళ్లు మాట్లాడుతున్నారు. పక్క రాష్ట్రాలకు బహిరంగ లేఖలు రాస్తూ రెచ్చగొట్టడం మానేసి, కేసీఆర్ లా ఆ రాష్ట్రాలను మెప్పించి తెలంగాణ ప్రయోజనాలు సాధించడం నేర్చుకోండి. ఎల్ నినో ముప్పుతో రాబోయే కరువును ఎదుర్కోవాలంటే, తక్షణమే మేడిగడ్డ పిల్లర్లకు రిపేర్లు చేసి రైతాంగానికి సాగునీరు అందించాలి. బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్. తమ్మిడిహట్టి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని, బీఆర్ఎస్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ వద్ద కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయకుండా రాష్ట్ర ప్రయోజనాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గాలికి వదిలేసిందని, వచ్చే ఏడాది రాబోయే కరువును ఎదుర్కోవాలంటే మేడిగడ్డ రిపేర్లు వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్: ఆదిలాబాద్ జిల్లా తమ్మిడిహట్టి వద్ద కాంగ్రెస్ మంత్రుల హడావిడి చూసిన తర్వాత ఒక విషయం అర్థమవుతోంది..పని తక్కువ ప్రచారం ఎక్కువ. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు వాగుడు తప్ప చేతలు శూన్యం. ఎల్ నినో ప్రభావంతో కరువు వస్తుందని తెలిసినప్పుడు హడావిడిగా బాయి తవ్వినట్లు కాకుండా, ముందస్తుగా మేడిగడ్డ రిపేర్లు చేయాలి. కానీ దాన్ని వదిలేసి తమ్మి డిహట్టి కడుతున్నట్లు పేపర్లకు ఫోజులిస్తున్నారు. కురచ బుద్ధితో బీఆర్ఎస్ పై బురద జల్లే కార్యక్రమం తప్ప వారు చేస్తున్నది శూన్యం. 150 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి ఒప్పందం జరిగిందని మంత్రి వివేక్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఒక మంత్రి హోదాలో ఉండి ప్రజలు ఏమనుకుంటారన్న సోయి లేకుండా ఇంత పిచ్చి అబద్ధం మాట్లాడొచ్చా. నిజంగానే ఒప్పందం ఉంటే, ఉమ్మడి రాష్ట్రంలో ఏడున్న రేండ్లు అధికారంలో ఉండి కూడా తట్టెడు మట్టైనా ఎందుకు తవ్వలేదు.

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం


Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

ఆదివారం | 10-05- 2026 | సంపుటి: 17, సంచిక: 38, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## విజయ్‌కు
# లైన్ క్లియర్

**కొలువు తీరనున్న టీవీకే ప్రభుత్వం**

**ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అనుమతి**

**నేడు విజయ్ ప్రమాణస్వీకారం**

చెన్నై :తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అనుమతించారు. దీంతో ఆదివారం ఉదయం 10.00 గంటలకు విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

తరువాయి 2వ పేజీలో...

## హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి
# దిశానిర్దేశం

**ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి బహుళ రవాణా వ్యవస్థలపై దృష్టి**



- మూసీ పునరుజ్జీవంతో కాలుష్య నిర్మూలన, నగర సంస్కృతికి కొత్త ఊపు
- ఈవీ బస్సులు, ఆటోల రెట్రో ఫిట్టింగ్‌తో కాలుష్య నియంత్రణ చర్యలు
- తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను కమిటీ సభ్యులకు అందజేత
- హైదరాబాద్ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర సహకారం కోరిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ బ్యూరో, మే 09; (ప్రజాకలం) : : ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ (CURE) మొత్తంగా ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా పరిష్కరిస్తూ, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని ఆధునిక, ప్రణాళికాబద్ధ మహానగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

నగరీకరణ వేగంగా పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో భవిష్యత్తులో తలెత్తే సమస్యలను ముందుగానే అంచనా వేసి, వాటిని ఎదుర్కొనే విధంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పట్టణాభివృద్ధి ప్రణాళికలు, హైదరాబాద్ భవిష్యత్ అభివృద్ధి రూపురేఖలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, కాలుష్య నిర్మూలన కార్యక్రమాలు, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, తాగునీటి సరఫరా వంటి కీలక అంశాలను సమావేశంలో సవివరంగా వివరించారు. పెరుగుతున్న నగరీకరణతో హైదరాబాద్ నగరంపై ఒత్తిడి పెరుగుతోందని, రానున్న కాలంలో ట్రాఫిక్, కాలుష్యం, పార్కింగ్, మౌలిక సదుపాయాల కొరత వంటి అనేక సవాళ్లు మరింత తీవ్రమయ్యే అవకాశముందని సీఎం పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

భారత త్రివిధ దళాల నూతన అధిపతిగా

## లెఫ్టినెంట్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి



వరుసగా మూడవసారి సీడీఎస్ పదవి ఆర్మీ విభాగానికే...

భారత సైన్యంలో అనేక కీలక బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించిన రాజా సుబ్రమణి

న్యూఢిల్లీ మే 9 : దేశ రక్షణ రంగంలో అత్యున్నత పదవి అయిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ గా లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) ఎన్.ఎస్. రాజా సుబ్రమణి నియమితులయ్యారు. ప్రస్తుత సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండటంతో, ఆయన స్థానంలో సుబ్రమణి బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్ నేతృత్వంలోని నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ లో సైనిక సలహాదారుగా పనిచేస్తున్న ఆయన, ఈ నియామకంతో పాటు మిలిటరీ అఫైర్స్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా కూడా వ్యవహరిస్తారు.

తరువాయి 2వ పేజీలో...

## రైతులకు నష్టం వాటిల్లకుండా తడిసిన ధాన్యాన్ని
# వెంటనే కొనుగోలు చేయాలి

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**


**- మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి 9 (ప్రజా కలం) రైతులకు నష్టం వాటిల్లకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లతో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి కలిసి సందర్శించారు. మార్కెట్ యార్డు మొత్తం మొక్కజొన్నతో నిండిపోవడంతో పాటు భారీగా వడ్లు కూడా కొనుగోలు కేంద్రాలకు చేరుకున్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరి ధాన్యం, మక్కలు తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యాన్ని ప్రత్యేకంగా పరిశీలించి రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మార్కెట్ యార్డులో టార్పాలిన్ల సౌకర్యం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేసి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు...

## కలం కౌంటర్



## నేడు హైదరాబాద్‌కు ప్రధాని మోదీ

**- పర్యటన షెడ్యూల్ ఇదే..!**



హైదరాబాద్, మే 9 (ప్రజాకలం) : ప్రధానమంత్రి మోదీ మూడో సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి తెలంగాణ వస్తున్నారు. దీని కోసం తెలంగాణ బీజేపీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ పర్యటన రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కీలకమైన మలుపుగా భావిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల తర్వాత పూర్తి ఉత్సాహంతో

తరువాయి 2వ పేజీలో...

## ధరణి సమస్యల పరిష్కారానికే
# భూ భారతి ని తీసుకొచ్చాం

- ప్రతి దరఖాస్తు మూడు నెలలలోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం
- ప్రతి గ్రామంలోని ధాన్యం, మొక్కజొన్న మద్దతు ధరతో పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం
- తిరుమలాయపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి.



పాలేరు మే 09(ప్రజా కలం న్యూస్ ) ప్రజా దర్బార్ కార్యక్రమంలో నమోదయ్యే ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం తిరుమలాయపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రజల వద్దకు అధికారులను పంపించి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం పేరుతో ముఖ్య శాఖల ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజాదర్బార్ లో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 15 గ్రామాలను చేర్చి ప్రజా సమస్యలపై దరఖాస్తులను స్వయంగాస్వీకరిస్తున్నామని తెలిపారు

తరువాయి 2వ పేజీలో...

# సువేందు అనే నేను..

**బెంగాల్ సీఎంగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం**

**పశ్చిమబెంగాల్ లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం**

**పశ్చిమ బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి**



కోల్ కత్తా, మే 9 : పశ్చిమ బెంగాల్ రాజకీయ చరిత్రలో 2026, మే 9వ తేదీ ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోనుంది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా బెంగాల్ గడ్డపై భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కొలువుదీరింది. కోల్‌కతాలోని చారిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కన్నుల పండువైన కార్యక్రమంలో బీజేపీ శాసనసభాపక్ష నేత సువేందు అధికారి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి ఆయన చేత పదవీ స్వీకార ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సువేందు అధికారి ప్రధాని నరేంద్ర మోదీ పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకోవడం అక్కడున్న వేలాది మంది కార్యకర్తలను భావోద్వేగానికి గురిచేసింది. ప్రధాని మోదీ ఆయనను ఆలింగనం చేసుకుని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం కోసం మే 9వ తేదీని ఎంచుకోవడంలో ఒక విశిష్టత ఉంది. నేడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రధాని మోదీ, సువేందు అధికారి తొలుత ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బెంగాలీ సంస్కృతిని, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగుతామని సందేశాన్ని ఇచ్చారు. వేదిక అంతా కాషాయమయం కాగా, సువేందు అధికారి కూడా పూర్తి కాషాయ వస్త్రధారణలో మెరిసిపోయారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి దేశంలోని ప్రముఖ నాయకులందరూ హాజరయ్యారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైని సహా ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.. ముఖ్యమంత్రితో పాటు మరో ఐదుగురు కీలక నేతలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త ప్రభుత్వంలో సామాజిక సమతుల్యతకు పెద్దపీట వేశారు.

దిలీప్ ఘోష్: బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు. ఖరగ్‌పూర్ స్థానంలో టీఎంసీ అభ్యర్థి ప్రదీప్ సర్కార్‌పై భారీ విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

అగ్నిమిత్ర పాల్: ఫ్యాషన్ డిజైనర్ నుంచి రాజకీయ నాయకురాలిగా ఎదిగిన అగ్నిమిత్ర, అసన్సోల్ సౌత్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మహిళా గళానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఆమె మంత్రి అయ్యారు.

అశోక్ కీర్తానియా: బంగావ్ ఉత్తర్ ఎమ్మెల్యే అయిన ఈయన మతువా వర్గానికి చెందినవారు. గతరెండు పర్యాయాలుగాఎమ్మెల్యేగా పనిచేస్తున్న ఈయనకు కేబినెట్‌లో చోటు దక్కింది.

క్షుదీరామ్ టుడు: గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఈయన వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. రాణిబంధ్ నియోజకవర్గం నుండి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి నేరుగా మంత్రి పీఠాన్ని అధిరోహించారు.

నిసిత్ ప్రమణిక్: మాజీ కేంద్ర మంత్రి, కూచ్ బెహార్ ఎంపీ. మాతాతంగ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యత చేపట్టారు.

సువేందు అధికారి ప్రస్థానం అత్యంత సాహసోపేతమైనది. ఒకప్పుడు మమతా బెనర్జీకి కుడిభుజంగా ఉన్న ఆయన, టీఎంసీ తీరుపై అసంతృప్తితో బీజేపీలో చేరారు.

తరువాయి 2వ పేజీలో...

ప్రజా కలం

ఆదివారం, మే 10, 2026

## విజయ్ కంటే.. రాజేంద్ర అర్లేకరే ఫేమస్

దేశవ్యాప్తంగా కొద్దిరోజులుగా తమిళనాడు రాజకీయాలు సృష్టిస్తున్న సంచలనం మామూలుగా లేదు. ఈ ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు ఏ పార్టీకి కూడా వన్ సైడ్ విక్టరీ ఇవ్వలేదు. ప్రభుత్వ వ్యతిరేకతను.. ప్రతిపక్షం పార్టీ మీద ఉన్న ఆగ్రహాన్ని ఏకకాలంలో ప్రదర్శించారు. అభిమానాన్ని కూడా చూపించారు. ఫలితంగా మూడు పార్టీలలో దేనికి కూడా గొప్పగా చెప్పుకునే మెజారిటీ రాలేదు. దీంతో ఈసారి తమిళనాడులో బంపర్ మెజారిటీ ఏ పార్టీ సాధించలేకపోయింది. కనీసం మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా కూడా రాలేకపోయింది. దీంతో పొత్తులు.. సంకీర్ణాల గురించి చర్చ నడుస్తూనే ఉంది. అయితే ఇంతవరకు తమిళనాడులో ఏర్పడిన సందిగ్ధం తీరలేదు. విజయ్ పార్టీకి అత్యధికంగా స్థానాలు వచ్చినప్పటికీ.. ఆయనకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలం లేదు. ఇతర పార్టీల నేతలను కూడగట్టే ప్రయత్నం చేసినప్పటికీ అది సాధ్యం కావడం లేదు. దీంతో తమిళనాడులో రకరకాల రాజకీయాలు సాగుతూ ఉన్నాయి. ఇప్పటికే డీఎంకే తమిళనాడు రాజకీయాల మీద క్లారిటీ ఇచ్చేసింది. తాము ఎవరికి సపోర్ట్ చేయమని.. ప్రజల ఓటింగ్ ద్వారా లభించిన ప్రతిపక్ష స్థానాన్ని కొనసాగిస్తామని డీఎంకే అధినేత స్టాలిన్ ప్రకటించారు. దీంతో తమిళనాడులో రాజకీయాలు మరో మలుపు తీసుకున్నాయి. ఇప్పటికే రిసార్ట్ నుంచి ఎమ్మెల్యే విజయ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బుధవారం గవర్నర్ ను కలిశారు. కాకపోతే గవర్నర్ అడిగిన ప్రశ్నలకు టీవీకే అధినేత వద్ద సమాధానాలు లేకుండా పోయాయి. దీంతో గురువారం జరగాల్సిన ప్రమాణ స్వీకారం రద్దయింది. అంతేకాదు ఇప్పట్లో తమిళనాడులో ప్రభుత్వం ఏర్పడే అవకాశం కనిపించడం లేదు. తమిళనాడు రాజకీయాల్లో ఈ సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో ఒక వ్యక్తి విజయ్ కంటే ఎక్కువ ప్రాచుర్యం పొందారు. మీడియా కూడా ఆయన గురించి విశేషంగా కథనాలను ప్రసారం చేస్తోంది. ఆ వ్యక్తి రాజకీయాలతో సంబంధం ఉన్నవారు కాదు. పార్టీలతోనూ సంబంధం ఉన్నవారు కాదు. ఆయన మరెవరో కాదు తమిళనాడు గవర్నర్ రాజేంద్ర అర్లేకర్. ఇటీవల విజయ్ గవర్నర్ కార్యాలయం వద్దకు వెళ్ళినప్పుడు రాజేంద్ర సాదరంగా స్వాగతం పలికారు. మెజారిటీ చూపిస్తేనే టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి ఇస్తామని అన్నారు. దీంతో రాజేంద్ర మీద తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుంది. కొన్ని పార్టీలు రాజేంద్ర తీరును తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నాయి. ఆయన వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం బాగోలేదని మండిపడుతున్నాయి. కమలహాసన్ నుంచి మొదలు పెడితే విశాల్ వరకు అందరు గవర్నర్ తీర్పట్ల మండిపడుతున్నారు. తమిళనాడు రాజకీయాలలో సస్పెన్స్ వీడటం లేదు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ టీవీకే పార్టీకి.. ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ అనుమతి ఇవ్వకపోవటంపై సర్వత్రా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడు రాజకీయ పరిణామాలపై లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తాజా రాజకీయ పరిణామాలు, తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే విజయ్‌ను గవర్నర్ అనుమతించకపోవటం అన్యాయమైన చర్యగా జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. గవర్నర్ తీరు అప్రజాస్వామికమే కాకుండా.. రాజ్యాంగ స్ఫూర్తికి, మౌలిక సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని విమర్శించారు. ప్రభుత్వానికి శాసనసభ మద్దతు ఉందా, లేదా అనే విషయం తేల్చాల్సింది అసెంబ్లీలో కానీ.. రాజ్‌భవన్‌లో (లోక్ భవన్) కాదని జయప్రకాష్ నారాయణ్ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని.. విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించేలా గవర్నర్‌కు సూచించాలని అన్నారు. బలనిరూపణ ద్వారా శాసనసభలో ప్రభుత్వాన్ని ఓడించేంత వరకూ.. మైనారిటీ ప్రభుత్వమైనా పాలన సాగించవచ్చని జయప్రకాష్ నారాయణ్ పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నో జరిగాయన్న జేపీ.. 1969లో కాంగ్రెస్ చీలిక తర్వాత ఇందిరా గాంధీ ప్రభుత్వం ఏర్పాటు, 1991 నుంచి 1996 వరకూ పీవీ నరసింహారావు పాలనను గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత రాజకీయాలు చేసే హక్కు గవర్నర్లకు లేదని జయప్రకాష్ నారాయణ్ స్పష్టం చేశారు. తమిళనాడులో ప్రస్తుతమున్న రాజకీయ సంస్కృతిని తిరస్కరిస్తూ తమిళ ప్రజలు అసాధారణమైన తీర్పును ఇచ్చారని.. గవర్నర్ ఆ తీర్పును అగౌరవపరచడం రాజకీయాలపై ప్రజల విశ్వాసాన్ని మరింత దెబ్బతీసి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని జయప్రకాష్ నారాయణ్ అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలు.. వీధి పోరాటాలకు, ప్రభుత్వాల పతనానికి ఎలా దారితీస్తాయో పొరుగు దేశాలలో చూశామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా వివేకం, ముందుచూపుతో వ్యవహరించి, తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అతిపెద్ద పార్టీగా నిలిచినవారిని ఆహ్వానించమని గవర్నర్‌కు సలహా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాజ్యాంగ విలువల పరిరక్షణకు రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని.. గవర్నర్ ఇంకా మొండిగా వ్యవహరిస్తే, అతడిని తక్షణమే తొలగించాలని సూచించారు. రాజేంద్ర 1989లో బిజెపిలో చేరారు. 2002, 2012లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2017లో స్పీకర్ గా దేశంలోనే మొట్టమొదటిసారిగా కాగిత రహిత అసెంబ్లీని రూపొందించారు. రాజ్యాంగ సూత్రాలను ఈయన నూటికి నూరుపాళ్ళు అమలు చేస్తారు. 2025 నుంచి కేరళ రాష్ట్రానికి గవర్నర్ గా ఉన్నారు. తమిళనాడు రాష్ట్రానికి ఇన్చార్జి గవర్నర్ గా వ్యవహరిస్తున్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

### మెట్ పల్లి డిఎస్పి రాములు - కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పొరుమల్ల గ్రామంలో 16 సీసీ కెమెరాల ప్రారంభం



జగిత్యాల ప్రతినిధి మే 09 (ప్రజాకలం)

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం అని మెట్ పల్లి డిఎస్పి రాములు వెల్లడించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలలో భాగంగా శనివారం మెట్‌పల్లి డీఎస్పీ రాములు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొరుమల్లలో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ గ్రామ భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు పోలీసులకు ఒక శక్తివంతమైన ఆయుధంలా మారాయని పేర్కొన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు దానిలో పాల్గొన్న నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ కీలకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామంలో జరిగే చిన్న చిన్న సంఘటనల నుండి పెద్ద ఘటనల వరకు ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ద్వారా తక్షణమే గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేస్తూ ప్రజలకు నిరంతర భద్రతను అందిస్తాయని, నేరాలను తగ్గించడంలో, అనుమానాస్పద కార్యకలాపాలను ముందుగానే గుర్తించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని వివరించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. పోలీసులకి ప్రజల సహకారం తోడైతేనే శాంతి భద్రతలు మరింత బలపడతాయని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని డీఎస్పీ పేర్కొన్నారు. అలాగే ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సి.ఐ లక్ష్మీనారాయణ, ఎస్.ఐ శ్రీధర్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం

### కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం - ఇబ్బందులు పడిన రైతులు

రుద్రంగి, మే 09, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో కురిసిన అకాల వర్షం రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. శనివారం సాయంత్రం జామున ఈదురుగాలు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలు, ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ధాన్యపు రాసులపై టార్పాలిన్ కవర్లు లేక తడిచిన ధాన్యం. లారీలు రాకపోవడంతో తూకం వేసిన బస్తాలు తరలించడం లేదన్నారు. మరోవైపు వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కుప్పల్లోకి భారీగా వర్షం నీరు రావడంతో రైతులు ఆందోళన చెందారు. మండల కేంద్రంలోని ఓడ్డెర కాలనిలో ఏర్పాటు చేసిన ప్యాక్స్ కొనుగోలు కేంద్రంలో నాలుగు రోజుల క్రితం కొనుగోలు చేసిన ధాన్యం రైస్ మిల్లులకు తరలించకపోవడంతో సూమారు 2 లారీల ధాన్యం బస్తాలు అకాల వర్షానికి తడిసి పోయిందనిని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం బస్తాలపై టార్పలిన్ కవర్లు కప్పినప్పటికి వర్షం వరద నీరు ధాన్యం కుప్పల కిందనుంచి బస్తాలు పూర్తిగా తడిసి పోయాయి. రైతులు లారీలు కొరత లేకుండా కొనుగోలు చేసిన ధాన్యంను వెంటవెంటనేతరలించాలని అన్నారు. అలాగే ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.




## విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు - జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్






పెద్దపల్లి,మే 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11నుంచి 17 వరకు విద్యాశాఖ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం సీఎస్ రామకృష్ణారావు 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు,వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ,జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్,ఫార్మర్ రిజిష్ట్రీ, తదితర అంశాలపై,సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి,అన్ని జిల్లాల కలెక్టర్లు,ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఈ నెల11నుంచి 17వరకు ఏడు రోజుల పాటు ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల్లో పనుల శంకుస్థాపనలు,ఎస్ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్య శిబిరాల నిర్వహణ,వర్క్ షాప్ ల ఏర్పాటు,జయశంకర్ బడిబాట కార్యక్రమం,పోషకుల సమావేశాలు,విద్యా వేడుకల కార్యక్రమాలు నిర్ణీత ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు,తల్లిదండ్రులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫార్మర్ రిజిష్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి,సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలింపు చేపట్టాలని వివరించారు. తగినన్ని గన్ని సంచులు,లారీలు,తగినంతమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,ఇంటర్మీడియట్ అధికారి కల్పన,జిసిడి ఓ కవిత సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఖురేషీలతో సమావేశం నిర్వహించిన నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్

నిర్మల్ మే 09 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట నిబంధనల అమలు,సామరస్య వాతావరణం కొనసాగింపుపై ఖురేషీలతో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఇతర పోలీస్ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పండుగ సమయంలో ప్రభుత్వ నిబంధనలు, జంతువుల అక్రమ రవాణా నివారణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. అలాగే చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ సమావేశంలో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, పట్టణ ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఇతర పోలీస్ అధికారులు, ఖురేషీ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ లో చేరికలు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 09 (ప్రజాకలం) పట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో బండలింగపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి గత పదేళ్ళలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని యువత పార్టీలో చేరుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## క్రికెట్ టోర్నీని ప్రారంభించిన జువ్వాడి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 09 (ప్రజాకలం) పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో టి10 క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చేర్మెన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ సంబంధాలను, మానసిక ఉల్లాసాన్ని పంచుతాయని ప్రతికి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చేర్మెన్, కౌన్సిలర్లు, టోర్నమెంట్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ లో డాగ్ స్కాడ్ తనిఖీలు







మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 09( ప్రజాకలం) జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ రెండవ ఎస్సై గంగాధర్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ లో డాగ్ స్కాడ్ బృందం శనివారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాలు గుర్తించడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్కాడ్ ను తెప్పించామని, మాదకద్రవ్యాలను అరికట్టడానికి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు వాడినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఈ డాగ్స్ కు మత్తు పదార్థాల వాసన పసిగట్టి వాటిని సులభంగా గుర్తించే గుణం ఉంటుందని, ఈ కారణంగానే జాగిలాలను తనిఖీల్లో ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే వారితో పాటు, వినియోగించే వారిపై కేసులు నమోదు చేయునట్లు ఎస్సై తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## పదవ తరగతిలో "ప్రతిభ" కనబరచిన విద్యార్థులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అభినందన







మెట్ పల్లి రూరల్, 09:(ప్రజా కలం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుల్లలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరచి 500 కు పైగా మార్కులు సాధించిన 18 మంది విద్యార్థులను గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఆధ్వర్యంలో అభినందన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గూడూరు తిరుపతి మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతి చదివిన 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, 18 మంది విద్యార్థులు 500 కు పైగామార్కులు సాధించడం, 563 మార్కులతో మండల స్థాయి లో "రెండవ" స్థానం సాధించడం గ్రామానికి గర్వకారణం అని, ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇక ముందు కూడ ఉన్నత స్థానంలో రాణించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖరరెడ్డి, కార్యనిర్వాహనాధికారి నారాయణ, గ్రామ పాలనాధికారి నాగరాణి, రాజేశం, వార్డు సభ్యులు హరీష్, రాజారెడ్డి, రాజు, భూమేష్, ఉపాధ్యాయులు రవీందర్, జగదీశ్వర్, కొమురయ్య, కవిత, సరస్వతి,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడీ సభను విజయ వంతం చేయాలన్న బీజేపి ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగం



ధర్మారం, మే 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

ధర్మారం మండల కేంద్రంలోని బీజేపి కార్యాలయం వద్ద శనివారం రోజున జరిగిన సమా వేశం లో బీజేపి నాయకులు దేవి రాజలింగు మాట్లాడుతు నేడు ఆదివారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు జరగబోయె నరేంద్ర మోడీ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని బీజేపి శ్రేణులు కార్యకర్తలు అందరూ హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మోడీ సభను విజయ వంతం చేయాలని మన భారత దేశంలో అత్యున్నతమైన వ్యక్తిగా అన్ని దేశాల మన్నన పొందిన నరేంద్ర మోడీ తెలంగాణకు మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల లో ఎన్నికల్లో మూడు రాష్ట్రాలు బీజేపి గెలిపించుకున్న సత్తా మన ప్రధాని నరేంద్ర మోడీది రేపు జరగ బోయే తెలంగాణ కు కూడా బీజేపి రాష్ట్రం లో అధికారం రావాలనే ఉద్దేశం తోటి మరి బీజేపి నాయకులు అందరూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మహిళ లు ప్రతి ఒక్కరూ మోడీ సభకు రావాలని కోరుతూ ఈ యొక్క కార్యక్రమం లో బీజేపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగం, మండల సీనియర్ నాయకులు, నాడ మల్లేశం, మల్యాల వెంకటేశం, కుంట రాజిరెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, మేడి మల్లేశం, భీమ రమేష్, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నట్లు ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు తెలిపారు.

## అక్రమ పశువుల రవాణా ముఠా గుట్టురట్టు

**- కంటైనర్ వ్యాన్ స్వాధీనం నలుగురిపై కేసు నమోదు**

**- సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు**

సుల్తానాబాద్,మే 09 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సుల్తానాబాద్ పోలీసులు శనివారం భారీ ఎత్తున సాగుతున్న అక్రమ పశువుల రవాణాను చాకచక్యంగా అడ్డుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న ఒక కంటైనర్ మరియు ఐచర్ వ్యాన్‌ను పట్టుకొని,మొత్తం 42 మూగజీవాలను రక్షించారు.సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు పర్యవేక్షణలో ఎస్సైలు చంద్రకుమార్,అశోక్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది శనివారం తెల్లవారుజామున దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో కాగజ్ నగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఒక భారీ కంటైనర్‌ను ఆపి తనిఖీ




చేయగా,అందులో అక్రమంగా తరలిస్తున్న 33 ఎద్దులు బయటపడ్డాయి.ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చెందిన అబ్దుల్ ఖాన్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ అలీలపై పోలీసులు కేసు నమోదు చేసి కంటైనర్‌ను సీజ్ చేశారు.అదేవిధంగా ఛత్తీస్‌గఢ్ నుండి కర్ణాటకకు అక్రమంగా 9 ఆవులను తరలిస్తున్న ఒక ఐచర్ వ్యాన్‌ను కూడా పోలీసులు పట్టుకున్నారు.దీనికి బాధ్యులైన కర్ణాటకకు చెందిన సయ్యద్ షాబాద్, సయ్యద్ మొయినుద్దీన్‌లపై కేసు నమోదు చేశారు.స్వాధీనం చేసుకున్న మొత్తం 33 ఎద్దులను,9 ఆవులను పోలీసులు సురక్షితంగా సమీపంలోని గోశాలలకు తరలించారు.ఈ సందర్భంగా సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ మూగజీవాలను చట్టవిరుద్ధంగా,క్రూరంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పశువుల రవాణా నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## పుట్ట మధుపై విమర్శలు చేస్తే సహించేది లేదు

**- బిఆర్ఎస్ నాయకులు నారా రమేష్**

మల్హర్, మే 09 ప్రజాకలం ప్రతినిధి : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పై కాంగ్రెస్ నాయకుడు ధండు రమేష్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను పెద్దతూండ్ల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నారా రమేష్ తీవ్రంగా ఖండించారు. శనివారం



మలహర్ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేవరంపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అధికార పార్టీ ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే.. దానికి సమాధానం చెప్పాల్సింది పోయి, దండు రమేష్‌తో అనుచిత వ్యాఖ్యలు చేయించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఎమ్మెల్యే మెప్పు కోసమే రమేష్ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని, దళితులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం మంత్రి శ్రీధర్ బాబు నైజమని విమర్శించారు.దళితుల అభివృద్ధి గురించి ఎన్నడూ మాట్లాడని దండు రమేష్, కేవలం రాజకీయ లబ్ధి కోసమే కొందరితో అవాకులు చవాకులు పేరేపిస్తున్నారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నాయకులు ఇనుముల సతీష్‌పై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పుట్ట మధుపై మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హరీష్, బాలాజీ, ఎనగంటి నాగేశ్వరరావు, సర్పంచ్ రవీందర్, మాజీ సర్పంచ్ మంతెన సమ్మన్న, నాయకులు మందపల్లి శ్రీధర్, మధు, రాజు, శ్రీశైలం, నారాయణ, రాజు, దేవేందర్, మంతెన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మల్హర్, మే 09 ప్రజాకలం ప్రతినిధి..

భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామంలో శనివారం జరిగిన వివాహ వేడుకకు మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నేత పుట్ట మధూకర్ హాజరయ్యారు. గ్రామానికి చెందిన పంతకాని సురేష్ సోదరి మాలతి – సురేష్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. పుట్ట మధూకర్ వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం అన్ లోడింగ్‌లో వేగం పెంచాలి

**-కలెక్టర్ కోయ శ్రీహర్ష సీరియస్**

పెద్దపల్లి,మే 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో ధాన్యం అన్ లోడింగ్‌ను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత కలెక్టరేట్ సమీపంలోని అన్నపూర్ణ రైస్ మిల్,పెద్ద కాల్వల వద్ద ఉన్న రాధాకృష్ణ రైస్ మిల్,సుల్తానాబాద్ మండలంలోని కదంబాపూర్ గ్రామ సాయి తేజ రైస్ మిల్,పూసాల గ్రామంలోని కళ్యాణి రైస్ మిల్,కాట్నపల్లి గ్రామంలోని గౌరీనాథ్ రైస్ మిల్,మమతా రైస్ మిల్,సదాలక్ష్మి రైస్ మిల్,లక్ష్మీ గణపతి రైస్ మిల్, అలాగే పూసాల గ్రామంలోని పరమేశ్వర రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్, నిల్వలు,ట్యాబ్ ఎంట్రీలు,ట్రక్ షీట్ల జనరేషన్ తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను వెంటనే పెంచి అన్‌లోడింగ్ ప్రక్రియను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల నుండి నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తున్న నేపథ్యంలో మిల్లుల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు విధించరాదని స్పష్టం చేశారు.ట్రక్ షీట్లు వెంటనే



జనరేట్ చేయాలని,ట్యాబ్ ఎంట్రీలు వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాబోయే ఏడు రోజులలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా అన్ని రైస్ మిల్లులు,కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా నిల్వ ఉంచాలని,అవసరమైన రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,సంబంధిత శాఖల అధికారులు,రైస్ మిల్ నిర్వాహకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లికి 'మహా' రహదారి

**- రూ. 82 కోట్లతో బైపాస్ రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ**

**- నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణ రావు**



పెద్దపల్లి,మే 09 (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు,ప్రమాద రహిత ప్రయాణమే లక్ష్యంగా సుమారు 12.1 కిలోమీటర్ల పొడవునా నిర్మించనున్న నూతన బైపాస్ రోడ్డు పనులను శనివారం ఘనంగా ప్రారంభించారు.పెద్దపల్లి మండలం పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో రూ.82 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ నిర్మాణానికి ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులు,ప్రభుత్వ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీగా నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.పెద్దకల్వల నుండి నిట్టూరు,చందపల్లి గ్రామాల మీదుగా అప్పన్నపేట వరకు సాగే ఈ రహదారిని అత్యాధునిక ప్రమాణాలతో కూడిన డబల్ లైన్ రోడ్డుగా తీర్చిదిద్దుతామని,రాత్రి సమయాల్లో ప్రయాణికుల భద్రత కోసం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.ఈ బైపాస్ అందుబాటులోకి వస్తే భారీ వాహనాలు పట్టణం వెలుపల నుండే వెళ్తాయని,తద్వారా పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా తొలగిపోవడమే కాకుండా ప్రమాదాలు కూడా తగ్గుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వెనుకబడిన పెద్దపల్లి నేడు ప్రగతి దిశగా పరుగులు తీస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి నియోజకవర్గంలో సకల సౌకర్యాల కల్పనకు శ్రీకారం చుట్టామన్నారు.జిల్లా కోర్టు భవనం,నూతన బస్సు డిపో ఏర్పాటు,జిల్లా ఆసుపత్రి ఆధునీకరణ వంటి భారీ ప్రాజెక్టులతో పాటు పట్టణాల సుందరీకరణలో భాగంగా మినీ ట్యాంక్ బండ్లు,బ్యాడ్మింటన్ కోర్టులు,సెంట్రల్ లైటింగ్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా అమృత్ పథకం ద్వారా కొత్త వాటర్ ట్యాంకులను నిర్మిస్తూ ప్రజల మంచినీటి అవసరాలను తీరుస్తున్నామని,మండలాల నుండి జిల్లా కేంద్రానికి అనుసంధానంగా ఉన్న రోడ్లను డబల్ రోడ్లుగా మారుస్తూ ప్రయాణాన్ని సులభతరం చేస్తున్నామని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని,ఈ ప్రగతి ప్రస్థానం లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,మున్సిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,జిల్లా స్థాయి అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా శాంతియుత సమావేశం అవగాహన సదస్సు

**- శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగను నిర్వహించా లన్న డీఎస్పీ పురుషోత్తం రెడ్డి**

**- ధర్మపురి సిఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో**




ధర్మపురి, మే 09 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో బక్రీద్ పండుగ సందర్భంగా ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ధర్మపురి సర్కిల్ స్థాయి పీస్ కమిటీ సమావేశం నిర్వహించ డం జరిగింది. ఈ సమా వేశానికి ధర్మపురి సర్కిల్ లోని వెల్గటూర్, గొల్లపల్లి, బుగ్గారం నుండి వివిధ మతాలు, కులాలకు చెందిన పెద్దలు, ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పండుగ సందర్భంగా చెక్ పోస్టులను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నియమాలు షరతు లను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గోవధశాలలు కూడా అన్ని రకాల అనుమ తులు నిబంధనల ప్రకారమే నిర్వహించాలన్నారు. సోషల్ మీడియా లో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా అవాంఛనీయ పోస్టులు, సందేశాలు ప్రచారం చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసు కొని కేసులు నమోదు చేయబడు తాయని హెచ్చ రించారు. అదే విధంగా ధర్మపురి సీఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా పశువుల రవాణా పరిమిత స్థాయి లో మాత్రమే జరగాలని సూచించారు. ధర్మ పురి పట్టణం లో ఆవుల వధ పూర్తిగా నిషేధించ బడిందని స్పష్టం చేశారు. అలాగే గోరక్ష కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని హెచ్చరిం చారు. ప్రభుత్వ నిబంధ నలు పాటించని వారిపై గత కేసుల విషయమై చట్టపరమైన విధానాలు వివరించారు. ధర్మ పురి పట్టణం లో గతం లో నుంచి కొనసాగుతున్న హిందూ, ముస్లిం ఐక్యతను ప్రతి ఒక్కరూ కాపాడా లని కోరారు. ఈ సమా వేశం లో పాల్గొన్న అన్ని మతాల పెద్దలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని ప్రభుత్వం పోలీసు అధికారులు సూచించిన అన్ని నియమాలు తప్పనిసరిగా పాటి స్తామని అంగీకారం తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు పరస్పర సహకారం తో ముందుకు సాగు తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో ధర్మపురి ఎస్సైలు జి మహేష్, ఎం రవీందర్, వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్, గొల్లపల్లి ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి, బుగ్గారం ఎస్సై జి సతీష్, పోలీస్ సిబ్బంది, ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, వెటర్నరీ వైద్యులు వేణు గోపాల్, పత్రికా ప్రముఖులు, పాత్రికేయులు, వివిధ మతాల పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, ప్రముఖులు పాల్గొన్నట్లు ధర్మపురి ఎస్సై జి మహేష్ తెలిపారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

మల్లాపూర్ మే 09 ( ప్రజా కలం ప్రతినిధి)

ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు. మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామం లో నూతనంగా నిర్మించిన మూ డు ఇంది రమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్య క్రమాన్ని



ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందిస్తూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఇళ్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవద్దని, అందరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల రాజేష్, కొత్తపెల్లి శేఖర్, కొత్తపెల్లి రాజేందర్, గడ్డం లింగరెడ్డి, కొత్తపెల్లి రాజ్‌రెడ్డి, బక్కురి చింతమణి, ఎంచురాల చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తును వదిలి మైదానానికి రావాలి

**- ప్రభుత్వ విప్ విజయరమణ రావు**




పెద్దపల్లి,మే 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

యువత దురలవాట్లకు దూరంగా ఉండి,క్రీడా మైదానాల్లో తమ నైపుణ్యాన్ని చాటాలని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు.పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత 25 రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శనివారం ఫైనల్ మ్యాచ్‌తో ముగిశాయి.ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, కాసేపు క్రీడను వీక్షించి అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ టోర్నమెంట్‌లో సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామ జట్టు ప్రథమ విజేతగా నిలిచి రూ.50 వేల నగదు బహుమతి,ట్రోఫీని కైవసం చేసుకుంది.రన్నరప్‌గా నిలిచిన పెద్దపల్లి పట్టణం 9వ వార్డు జట్టుకు రూ.25 వేల నగదు,ట్రోఫీని ఎమ్మెల్యే అందజేశారు.వీటితో పాటు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు క్రీడాకారులకు ప్రత్యేక ట్రోఫీలను బహూకరించారు.ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ యువత మత్తును వదిలి మైదానానికి రావాలనే సదుద్దేశంతో ఈ పోటీలు నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని,గెలిచిన వారు పొంగిపోకుండా, ఓడిన వారు కుంగిపోకుండా క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడు కావడంతో రాష్ట్రంలో క్రీడా రంగానికి మంచి రోజులు రానున్నాయని గుర్తు చేశారు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలో క్రీడలను మరింత ప్రోత్సహిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్,మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, కౌన్సిలర్లు,పలు గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరి అరెస్ట్

**ఒకరు పరార్ - కిలో గంజాయి, సెల్ ఫోన్, కారు స్వాధీనం**


**వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాములు**




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 09 (ప్రజాకలం) గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి గంజాయి, సెల్ ఫోన్, కారు స్వాధీనం చేసుకున్నారు కోరుట్ల పోలీసులు ఈ మేరకు కోరుట్ల సర్కిల్ కార్యాలయంలో మెట్‌పల్లి డీఎస్పీ రాములు వివరాలు వెల్లడించారు. కోరుట్ల పట్టణానికి చెందిన ఎండి.యాసిన్ నుమాన్ (30) కొత్తూరి సిద్ధార్థ్ (24) లు మహారాష్ట్ర నాందేడ్ కు చెందిన షేక్ ముజాహిద్ వద్ద తక్కువ రేట్ లో కొనుగోలు చేసి కోరుట్ల పట్టణంలో తక్కువ ధరకు విక్రయిస్తు జల్సాలు చేస్తున్నారని సమాచారంతో నిఘా నిర్వహించగా టి ఎస్ 21 653 ఎర్టిగా కార్ లో నాందేడ్ నుండి గంజాయి తీసుకొని కోరుట్ల వస్తున్నారనే సమాచారం ఎస్సై చిరంజీవి ఆద్వర్యంలో నిఘా నిర్వహించగా కోర...

## జుజ్జులరావుపేట సర్పాంచ్ వివాహానికి హాజరైన పాలేరు మాజీ ఎమ్మెల్యేల కందాల ఆశీర్వాదం

పాలేరు మే 09( ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి మండలం పరిధిలోని శనివారం జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన లేటు శ్రీ దాట్ల వెంకన్న, మంగమ్మల కుమారుడు సతీష్ (సలీమ్) లు (జుజ్జులరావుపేట సర్పాంచ్)–దీప్తిల వివాహం గ్రామంలోనే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకకు మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జిల్లా పార్టీ నాయకులు మల్మేటి వెంకన్న, తిరుమలపాలెం మండల పార్టీ అధ్యక్షులు, భాష బోయిన వీరన్న, పలువురు సర్పంచులు, బిక్షం నాయక్, తంగెళ్ల లక్ష్మయ్య, సొసైటీ చైర్మన్ దారా జై శ్రీ, మాజీ సర్పంచులు, కాసాని సైదులు, కిషన్ నాయక్, స్వాతి రమేష్, మాజీ ఎంపీటీసిలు కందుల వెంకట్ నారాయణ, బాలాజీ నాయక్, కిషోర్, రమేష్, వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత: కృష్ణా మహారాజ్



తానూర్, మే 9 (ప్రజా కలం): తానూర్ మండలంలోని వడ్గాం గ్రామంలో గత వారం రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తహం గురువారం అత్యంత వైభవంగా ముగిసింది, ఈ ముగింపు వేడుకలకు మహారాష్ట్రకు చెందిన ప్రముఖ ప్రవచనకర్త కృష్ణా మహరాజ్ రాజుర్కర్ హాజరై కాల కీర్తన చేశారు,ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మహరాజ్ మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని, భగవంతుని నామస్మరణతోనే అంతర్గత శాంతి సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు,కీర్తన అనంతరం నిర్వహించిన దహీ హండీ (దహీ ఉట్టీ) కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య ఉత్సాహంగా సాగింది, కార్యక్రమం ముగిసిన తర్వాత భక్తులందరికీ భారీగా మహాప్రసాద వితరణ చేశారు, వారం రోజులుగా గ్రామంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణంతో భక్తులు పరవశించిపోయారు, ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో గ్రామ సర్పంచ్ కదం సుమన్ బాయి – గోవింద్ రావు పటేల్, మాజీ సర్పంచులు సంతోష్ పటేల్, చక్రధర్ పటేల్, గ్రామ పెద్దలు బల్వంత్ పటేల్, శంకర్ రావు పటేల్, వేంకటరావు పటేల్, శేషారావు పటేల్, పిరాజీ పటేల్, రాంచందర్ పటేల్, హన్మంత్ పటేల్, వేంకట్ ఉద్గీర్ వార్, గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, యువకులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు**

**- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి**

**- జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగోలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సిఎస్**

ఖమ్మం, మే 09(ప్రజా కలం న్యూస్ ) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యా



వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి జనగణన, రైతు నమోదు, ధాన్యం కొనుగోలు, విద్యా వారోత్సవాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సి ఎస్ సమీక్షించగా, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను, రోజు వారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు.అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో డిఎస్డీవో సునీల్ రెడ్డి, సీపివో శ్రీనివాస్, డిఈవో చైతన్యజైనీ, వ్యవసాయ, విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొండాలమ్మ అమ్మవారి కృపతో గుడివాడ మరింత అభివృద్ధి చెందాలి

వేమవరం: మహిమాన్వితమైన శ్రీ కొండలమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో గుడివాడ మరింత అభివృద్ధి చెందాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు.కృష్ణాజిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన 14 షాపుల షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే రాము శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దివ్య అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా విరాజిల్లాలని ప్రార్థించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనాలు అందించగా, ఆలయ సంప్రదాయం ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, "దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలన్నారు. అమ్మవారి సన్నిధిలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ,ఇందులో దాతల భాగస్వామ్యం అభినందనీయమన్నారు. 14 దుకాణాల నిర్మాణానికి సహకరించిన దాతలందరికీ అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉంటుంది" అని అన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

## భక్తిశ్రద్ధలతో ఘనంగా శ్రీ కోదండరామస్వామివారి ఆస్థానం

తిరుపతి : అన్నమయ్య జయంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శ్రీ కోదండరామస్వామివారి ఆస్థానం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనామ స్మరణతో, గోవింద నామసంకీర్తనల మధ్య జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.ముందుగా శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం నుండి ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ అన్నమాచార్య కళామందిరానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు భక్తిరసభరిత సంకీర్తనలను ఆలపించి శ్రీరామ భక్తిని పరవశింపజేశారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకెళ్లారు.ఉదయం నిర్వహించిన సంగీత కార్యక్రమాల్లో అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు "రామచంద్రుడితడు రఘువీరుడు", "జయతు జయతు మంత్రం జన్మసాఫల్య మంత్రం", "జయ జయ రామ", "రాముడు రాఘవుడు" తదితర సంకీర్తనలను మధురంగా ఆలపించి భక్తులను అలరించారు.తదనంతరం తిరుపతికి చెందిన శ్రీ హేమప్రకాశ్ బృందం గాత్ర సంగీత సేవ అందించగా, శ్రీ వేంకటేశ్వర్లు భాగవతార్ హరికథా గానం ద్వారా శ్రీరాముని మహిమను భక్తులకు వినిపించారు.

## సత్తెనపల్లిలో దొంగల బీభత్సం

సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణంలోని గోళ్లమూడివారి వీధిలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు రెండు బంగారు దుకాణాల్లో చోరీకి పాల్పడ్డారు. దుకాణాల తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు, ఒక షాపులో సుమారు మూడు కిలోల వెండి వస్తువులను అపహరించారు. ఉదయం యజమానులు వచ్చి చూసేసరికి వస్తువులు చిందరవందరగా పడి ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.... పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా

## విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

నిర్మల్ ,మే 9(ప్రజా కలం జిల్లా ప్రతినిధి ): "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.

శనివారం సాయంత్రం, సీఎస్ రామకృష్ణారావు 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల్లో పనుల శంకుస్థాపనలు, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్య శిబిరాల నిర్వహణ, వర్క్ షాప్ ల ఏర్పాటు, జయశంకర్ బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకల కార్యక్రమాలు నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా



ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలింపు చేపట్టాలని వివరించారు. తగినన్ని గన్ని సంచులు, లారీలు, తగినంతమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

ఈ వీసి లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ భోజన్న, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం




ఖమ్మం మే 09(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోనిశనివారం పాండురంగపురం నాలుగోవ డివిజన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర ఏర్పాటు చేసినటువంటి ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు కొరకు ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ షేక్ ఖాసిం జనరల్ సెక్రటరీ రాయల నాగేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో సామాజిక సేవ చేయడం కొరకు ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్టుని ఏర్పాటుచేసి కుల మతాల పతీతంగా మదర్ థెరిస్సా గారిని ఆదర్శంగా తీసుకొని సభ్యులను అభినందించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్,ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ సెక్రటరీ ఎస్కే కాసిం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మా ట్రస్టు ద్వారా పేద ప్రజలకు సేవలు అందిస్తామని ఉచిత వైద్య శిబిరాలతో పాటు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని పేద ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు ఉచిత సేవలు చేయడానికి ముందుకు ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వృద్ధులకు దివంగులకు అనాధలకు మా ట్రస్టు ద్వారా సేవలు అందిస్తామని ముందుకు రావడం జరిగింది,

మా ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారారక్తదాన శిబిరం ఏర్పాటు చేసాము బీదవారికి ఉచితంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు ముందు రోజుల్లో ఎన్నో మంచి కార్యక్రమాలతో మీ ముందుకు వస్తామని ట్రస్టు సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ నగర అధ్యక్షులు కుక్కల రామకృష్ణ ఆర్కే దళిత రత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ నగర కార్యదర్శి పగిడిముక్కుల విజయ్ కుమార్ దళితరత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రఘునాథపాలెం మండలం అధ్యక్షులు కాంపాటి ఉపేందర్ దళితరత్న స్వేరో ఖమ్మం జిల్లా అధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు లైఫ్ లైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ పాండురంగాపురం హై స్కూల్ హెడ్మాస్టర్ రామచంద్రు టిఆర్ఎస్ నాలుగవ డివిజన్ ప్రధాన కార్యదర్శి వలి మైనార్టీ సంఘం నాయకులు బడే సాహెబ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఎస్.కె కరిష్మా జాయింట్ సెక్రెటరీ జావీద్ ఎస్.కె రజియా పి అప్పమ్మ ఎస్.కె సఫియా, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## మంగ్లీ ఎక్కడ..?

నల్గొండ : వాళ్లంతా పేదలు. వారి దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిని కచ్చితంగా శిక్షించాలి. వారి తరపున నేను పోరాడుతాను. అవసరమైతే హెల్ప్ చేస్తాను. ముందుగా వారిని పట్టుకోవాలి. ఈ కేసులో సంబంధం లేని వ్యక్తులపై విమర్శలు చేస్తున్నారు. నేను మీడియా ఫ్యామిలీ నుంచి వచ్చాను. మీడియా నాకు అండగా ఉండాలి. నామీద అడ్డగోలుగా రాయవద్దు. నేను బాధపడుతున్నాను. ఇబ్బంది పడుతున్నాను.. ఇదిగో ఇలా సాగిపోయింది మంగ్లీ ఆ మధ్య రెండు సార్లు విలేకరులతో మాట్లాడినప్పుడు సాగించిన మాటల పరంపర.ఆమె మాట్లాడిన మాటలకు.. క్షేత్రస్థాయిలో చేతలకు పొంతనలేదని పోలీసుల దర్యాప్తులో తేలిపోయింది.ఈ కేసులో ఇప్పటికి తెలంగాణ పోలీసులు అనేక రకాలుగా సమాచారాలను సేకరించినట్టు తెలుస్తోంది. మంగ్లీ సోదరుడి ఖాతాలోకి భారీగా జమైన డబ్బు.. ఆ డబ్బును డ్రా చేసిన తీరు.. ఇంకా అనేక అంశాలను గుర్తించారు. సాంకేతిక ఆధారాలు మాత్రమే కాకుండా.. ఇక అనేక రకాలైన కీలక ఆధారాలను సేకరించారు. ఆ తర్వాత తదుపరి ఏం చేయాలనేది పోలీసులు నిర్ణయం తీసుకోబోతున్నారు.ఈ ఎపిసోడ్ ఇలా సాగుతుండగానే మంగ్లీ గురించి మరోసారి న్యాయవాది సుబ్బారావు సంచలన ఆరోపణలు చేశారు.. "మంగ్లీ మీద, ఆమె సోదరుడు శివ మీద గద్వాల, గచ్చిబౌలి, నల్గొండ పోలీస్ స్టేషన్లలో కేసులున్నాయి. దీనికి సంబంధించి వాళ్లు సమాధానం చెప్పాలి. మైక్రో ఫైనాన్స్ కేసు విషయంలో డిజిపి సివి ఆనంద్ ను కలిశాం. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుస్తాను. బాధితులకు తిరిగి డబ్బులు చెల్లిస్తే ఖచ్చితంగా కేసులు వెనక్కి తీసుకుంటాం.. మైక్రో ఫైనాన్స్ స్కీం పేరుతో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికారు. సింగర్ మంగ్లీ, ఆమె సోదరుడు , ఇంకా కొంతమంది కోట్లలో మోసం



చేశారు. ఈ విషయాన్ని నాకు హిమ కాంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయం గురించి తెలుసుకోవడానికి మంగ్లీని సంప్రదించాను. ఆమె నన్ను బెదిరించారు.. అందువల్లే పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను.. నా ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు మంగ్లీ, ఆమె సోదరుడు, మరో ముగ్గురు మీద కేసు నమోదు చేశారని"న్యాయవాది సుబ్బారావు తెలిపారు.మరోవైపు సుబ్బారావు మీద కూడా మంగ్లీ ఫిర్యాదు చేశారు.. తన మీద దుష్ప్రచారం చేస్తున్నారని.. ఓ సెలబ్రిటీ నటిమీద సుబ్బారావుకు క్రష్ ఉందని.. అందువల్లే ఇదంతా చేస్తున్నారని మంగ్లీ ఆరోపించారు. తన మీద ఫిర్యాదులు చేస్తూ సుబ్బారావు ప్రాచుర్యం పొందడానికి ప్రయత్నం చేస్తున్నారని మంగ్లీ పేర్కొన్నారు. కాగా, సుబ్బారావు బుధవారం కీలకమైన విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. తప్పు చేయనప్పుడు మంగ్లీ ఎందుకు తప్పించుకుంటున్నారని ఆరోపించారు.. సుబ్బారావు ఇన్ని రకాల ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. మంగ్లీ ఏవిధంగా సమాధానం చెప్తారో చూడాల్సి ఉంది.

## మొక్కజొన్న రైతుల కష్టాలు ఇంతింతకాదయా..

### వేధిస్తున్న గన్ని సంచుల కొరత

మహబూబ్ నగర్ : రోజుల తరబడి ధాన్యం విక్రయానికి రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆరుగాలం కష్టించి పండించి న మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మొక్కజొన్న సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగినప్పటికీ, అందుకు అనుగుణంగా అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మార్క్ఫెడ్ ద్వారా పీఏసీఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభించినప్పటికీ గన్ని సంచుల కొరత, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు సరిపడ గోదాములు లేకపోవడంతో కొనుగోలు ప్రక్రియ లో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 2400 రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదు.హమాలీ, రవాణా ఖర్చులు అధికంగా ఉండటంతో పాటు సకాలంలో దిగుమతులు జరగక రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు.దీంతో అనేక మంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు మొక్కజొన్న విక్రయిస్తున్నారు. మరికొందరు రూ.25 నుంచి రూ.30 వరకు చెల్లించి బయట గన్ని బ్యాగులను కొనుగోలు చేస్తున్నారు , ధాన్యం నింపినచోటఅమాలికి బస్తాకు రూ 25లు, దిగుమతి వద్ద కూడా ఒక్కో బస్తాకు అదనంగా రూ.5 వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఒక క్వింటాల్కు సుమారు రూ.200 నుంచి రూ.300 వరకు అదనపు భారం పడుతోందని తెలిపారు.మండలానికి ఒకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులు అధికారులు సూచించిన గోదాములకు ధాన్యం తరలించాల్సి వస్తోంది.అక్కడ దిగుమతికి నాలుగు నుంచి ఐదు రోజుల సమయం పడుతుండటంతో రవాణా ఖర్చులు మూడింతలు అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. రాత్రింబవళ్లు రోడ్లపైనే గడుపుతున్నప్పటికీ, గోదాముల్లో స్థలం లేదంటూ ఒకచోటు నుంచి మరొకచోటుకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్కడికి వెళ్లాక మళ్లీ వరుసలో నిలబడాల్సి రావడంతో మరింత సమయం వృథా అవుతోంది. ఒక ట్రాక్టర్ ధాన్యం దిగుమతికి సుమారు వారం రోజుల సమయం పడుతోందని రైతులు చెబుతున్నారు.దీంతో అద్దె ట్రాక్టర్లపై ధాన్యం తీసుకువచ్చిన రైతులు కిరాయిలు చెల్లించలేక సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సమీపంలోని గోదాములకే ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని, గన్ని సంచులు సకాలంలో అందించి రైతులపై పడుతున్న అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు.

## నేడు మాతృ దినోత్సవం

**బొడ్డు బాబురావు, ఉత్తమ సామజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత**



పాలేరు మే 09(ప్రజా కలం న్యూస్ )

అమ్మ ప్రేమకు అక్షర రూపం ప్రపంచంలో అత్యంత పవిత్రమైన, నిస్వార్థమైన బంధం "అమ్మ". ఆ అమ్మ ప్రేమను, త్యాగాన్ని, సేవలను స్మరించుకుంటూ జరుపుకునే ప్రత్యేక దినమే "మాతృ దినోత్సవం".

వేడుక తేదీ ం ప్రాముఖ్యత: ప్రతి సంవత్సరం మే నెలలో వచ్చే రెండవ ఆదివారం మాతృ దినోత్సవాన్ని జరుపుకుంటారు.2026 సంవత్సరంలో, మాతృ దినోత్సవం మే 10 న జరుపుకుంటున్నారు.ఈ రోజున పిల్లలు తమ తల్లులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి పట్ల తమ ప్రేమను వ్యక్తం చేస్తారు.

మాతృ దినోత్సవం చరిత్ర: ఆధునిక మాతృ దినోత్సవాన్ని అన్నా జార్విస్ అనే మహిళ తన తల్లి జ్ఞాపకార్థం 1900ల ప్రారంభంలో అమెరికాలో ప్రారంభించారు.1914లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్, మే రెండవ ఆదివారాన్ని అధికారిక మాతృ దినోత్సవంగా ప్రకటించారు.ఎలా జరుపుకోవాలి?

సమయం గడపటం: ఈ రోజున అమ్మకు పని లేకుండా విశ్రాంతినిచ్చి, వారితో ఎక్కువ సమయం గడపడం ఉత్తమమైన బహుమతి.

శుభాకాంక్షలు: అమ్మకు ప్రత్యేకమైన గ్రీటింగ్ కార్డ్‌లు, పూలు లేదా బహుమతులు ఇచ్చి సంతోషపెట్టవచ్చు.

సహాయం: ఇంట్లో పనులు చేసి అమ్మకు సహాయపడటం.

వంట: అమ్మకు ఇష్టమైన వంటకం చేసి పెట్టడం.

అమ్మ గొప్పతనం: అమ్మ కేవలం జన్మనివ్వడమే కాదు, జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టంలోనూ వెన్నుతట్టి నిలుస్తుంది. పాఠశాలల నుండి సమాజం వరకు, వ్యక్తిత్వ రూపకల్పనలో అమ్మ పాత్ర అద్వితీయం. ఆమె త్యాగానికి, ప్రేమకు ఎవరూ ధర కట్టలేరు."మాతృదేవోభవ" అనే నానుడి నిజం చేస్తూ, కేవలం ఈ ఒక్క రోజే కాకుండా ప్రతిరోజూ అమ్మను ప్రేమగా, గౌరవంగా చూసుకోవడం మన బాధ్యత.

### భార్య పుట్టింట్లో బంగారు ఆభరణాల

## చోరీకి పాల్పడిన భర్త అరెస్ట్

**రూ.9 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం**

**మద్యం, జూదం వంటి చెడు వ్యసనాలకు బానిసైన వ్యక్తి చోరీకి పాల్పడిన ఘటన**

**కుటుంబ కలహాల కారణంగా పుట్టింట్లో ఉంటున్న భార్య ఇంట్లో చోరీ**

గుంటూరు : చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేజెండ్ల గ్రామానికి చెందిన సాతర్ల తిరుపతమ్మ తన ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి మెయిన్ డోర్ తెరిచి, ఇనుప బీరువా తాళాలు పగులగొట్టి సుమారు రూ.9,00,000/- విలువైన 72 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు కొన్ని వెండి ఆభరణాలు దొంగిలించారని ఫిర్యాదు చేశారు.దీనిపై చేబ్రోలు పోలీస్ స్టేషన్ ఎస్సై వీరనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తెనాలి డీఎస్పీ శ్రీ జనార్ధన్ రావు గారి పర్యవేక్షణలో, పొన్నూరు రూరల్ సర్కిల్ సీఐ శ్రీ కృష్ణయ్య గారు, చేబ్రోలు ఎస్సై శ్రీ వీరనారాయణ గారు మరియు సిబ్బంది కలిసి కొత్తరెడ్డిపాలెం సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక అనుమానిత వ్యక్తి పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటనే అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో సదరు వ్యక్తి ఫిర్యాదిదారురాలి భర్త సాతర్ల గోపి (36 ) గుండవరం గ్రామ నివాసి అని తేలింది. కుటుంబ విభేదాల కారణంగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నారని, భార్య తన తల్లి ఇంటి వద్ద వేజెండ్ల గ్రామంలో నివసిస్తోందని విచారణలో వెల్లడైంది.నిందితుడు మద్యం సేవించడం, పేకాట వంటి చెడు వ్యసనాలకు బానిసై డబ్బుల అవసరం ఏర్పడటంతో తన అత్తగారింట్లో చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు.

## బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలి

అమరావతి: అభివృద్ధి సహా వివిధ రంగాల్లో బెంచ్ మార్క్ సెట్ చేసేలా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడుకునేవారో... ఇప్పుడేం మాట్లాడుకుంటున్నారో ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధికి గ్రామస్థాయి ఉద్యోగులను కూడా మోటివేట్ చేసే బాధ్యతను జిల్లా కలెక్టర్లే తీసుకోవాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో రెండు రోజులపాటు జరిగే 7వ కలెక్టర్ల కాన్ఫరెన్సు గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలకుల నుంచి రూ. 9.74 లక్షల కోట్ల అప్పులు ప్రభుత్వానికి సంక్రమించాయి.

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్లు

అమరావతి : బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్- 2025 అవార్డు సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ అభినందనలు తెలిపింది. కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబుకు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామ స్థాయి అధికారి వరకు పని చేయడం వల్లే ఈ అవార్డు దక్కింది.బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ పురస్కారం మనందరి సమిష్టి కృషి. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారు? ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారు అనే దానికి ఈ అవార్డు ఉదాహరణ. గతంలో ఇలాంటి అవార్డులు తీసుకోవడానికి ఇష్టపడేవాడిని కాదు... కానీ ఇప్పుడు ఇలాంటి అవార్డులు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను.




## ప్రారంభోత్సవం, జాతికి అంకితం & శంకుస్థాపన

### శంకుస్థాపన

**NH-167 హైదరాబాద్ - పనాజీ ఎకనామిక్ కారిడార్ (గూడబెల్లూరు నుండి మహబూబ్ నగర్) సెక్షన్ 4 వరుసల రహదారి నిర్మాణం**
(పొడవు : 80 కి.మీ. | వ్యయం : ₹3180 కోట్లు)

- పనాజీ-హైదరాబాద్ మధ్య అవాంతరం లేని, సురక్షిత మరియు వేగవంతమైన అంతర్రాష్ట్ర ప్రయాణం.
- ప్రయాణ సమయం 12 గంటల నుండి 8 గంటలకు తగ్గుదల.
- రాయచూర్-మహబూబ్‌నగర్ మధ్య మెరుగైన అనుసంధానం మరియు ప్రయాణ సమయాన్ని 1 గంట 30 ని.లు తగ్గుదల.
- ప్రజలకు అవాంతరములు లేని ప్రయాణం, వ్యవసాయ మరియు ఉత్పాదక ఉత్పత్తులు తక్కువ ఖర్చు తో సరుకు రవాణా వేగవంతం.
- మక్తల్, మగునూరు, మరికల్, దేవరకద్ర మరియు నారాయణ్ పేట్ వంటి పట్టణాలను అనుసంధానించడం ద్వారా చేనేత రంగానికి ప్రోత్సాహం, తద్వారా ఈ ప్రాంత ప్రజల సమగ్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధి పెరుగుతుంది.

**జహీరాబాద్ సమీకృత పారిశ్రామిక స్మార్ట్ సిటీ**
(వ్యయం : ₹ 2360 కోట్లు)

- వాణిజ్య మరియు పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహం.
- స్థానికులకు భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పన.
- తయారీ రంగంలో బలమైన పోటీ మరియు 'ఆత్మనిర్భర్ భారత్'కు మద్దతు.
- చివరి మైలు వరకు అనుసంధానం ద్వారా లాజిస్టిక్ సామర్థ్యం అభివృద్ధి.
- MSME వృద్ధిని సులభతరం చేస్తుంది మరియు ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షణ.
- మహిళా సాధికారతకు మరియు ఆ ప్రాంతం యొక్క సమగ్ర సామాజిక ఆర్థిక అభివృద్ధికి మద్దతు.

### ప్రారంభోత్సవం & జాతికి అంకితం

**కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులోని వివిధ విభాగాలు**
(పొడవు : 118 కి.మీ. | వ్యయం : ₹1250 కోట్లు)

- అత్యధిక రద్దీతో నిండిన గ్రాండ్ ట్రంక్ మార్గంలో ట్రాఫిక్ వత్తిడి తగ్గుతుంది
- దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పశ్చిమ ప్రాంతాల మధ్య మెరుగైన అనుసంధానం.
- సెక్షన్ సామర్థ్యం పెరుగుదల వలన సరుకు ఎగుమతుల, రవాణా పెరుగుతుంది.
- సుదూర రైళ్ల ప్రయాణ సమయం తగ్గుదల వలన సమయపాలన పెరుగుతుంది.

**గ్రీన్‌ఫీల్డ్ POL టెర్మినల్ - IndianOil మల్కాపూర్ వద్ద హైదరాబాద్, తెలంగాణ**
(వ్యయం : ₹ 610 కోట్లు)

- తెలంగాణలో ఇంధన భద్రతను పటిష్ట పరుస్తుంది.
- విశ్వసనీయమైన సరఫరా ద్వారా ఇంధన పంపిణీ క్రమబద్ధీకరణ మరియు తక్కువ ఖర్చుతో రవాణ.
- గరిష్ట డిమాండ్ సమయంలో ఏర్పడే కొరతను నివారించడం
- ఈ ప్రాంతంలో పెట్రోలియం ఉత్పత్తులు రవాణా ఖర్చు తగ్గుదల మరియు సురక్షితం

**కాజీపేట రైల్ అండర్ రైల్ బైపాస్**
(పొడవు : 21 కి.మీ. | వ్యయం : ₹ 300 కోట్లు)

- మూడు వేర్వేరు దిశలలో రైళ్ల నిర్వహణ సులభతరం
- కీలకమైన కాజీపేట జంక్షన్ వద్ద రైలు కార్యకలాపాలను సజావుగా క్రమబద్ధీకరణ.
- మెరుగైన అనుసంధానం ద్వారా మార్గమధ్యంలో జరిగే నిలుపుదలలో తగ్గింపు వలన ప్రయాణ సమయం తగ్గుతుంది.

**PM మిత్ర పార్కు వరంగల్ (కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్)**
(వ్యయం : ₹ 1700 కోట్లు)

- ఈ ప్రాంతంలో వస్త్ర ఉత్పత్తి మరియు ప్రపంచ వాణిజ్య అవకాశాలకు ప్రోత్సాహం.
- వేలాది ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగాల కల్పన.
- 'ఫార్మ్ టు ఫైబర్ టు ఫ్యాక్టరీ టు ఫ్యాషన్ టు ఫారిన్' అనే 5ఎఫ్ దార్శనికత ఆధారంగా అన్ని దశలకు మద్దతు.
- రైతులు, కార్మికులు మరియు వ్యాపార సదుపాయలు ఆదాయం పెరుగుదల.

# నరేంద్ర మోదీ
ప్రధాన మంత్రి

వారి అమృత హస్తముల మీదుగా

**ఆదివారం, 10 మే, 2026 | మ.2.30 గం.లకు | హెచ్ఐసి సెంటర్, గచ్చిబౌలి**

వీరి ఘనమైన సమక్షంలో

**శివ్ ప్రతాప్ శుక్లా**
గవర్నర్, తెలంగాణ

**ఎ. రేవంత్ రెడ్డి**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**నితిన్ జైరామ్ గడ్కరీ**
కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి

**అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వే, సమాచార మరియు ప్రసార, ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక శాఖ మంత్రి

**హర్దీప్ సింగ్ పూరి**
కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ మంత్రి

**పీయూష్ గోయల్**
కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి

**గిరిరాజ్ సింగ్**
కేంద్ర జౌళి పరిశ్రమల శాఖ మంత్రి

**బండి సంజయ్ కుమార్**
కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి

**భట్టి విక్రమార్క మల్లు**
ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్ శాఖల మంత్రి, తెలంగాణ ప్రభుత్వం

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం

**దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం, మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి, తెలంగాణ ప్రభుత్వం

**డి.కె అరుణ**
లోక్‌సభ సభ్యురాలు

**డా. కడియం కావ్య**
లోక్‌సభ సభ్యురాలు

**చామల కిరణ్ కుమార్ రెడ్డి**
లోక్‌సభ సభ్యుడు

**సురేష్ కుమార్ షెట్కార్**
లోక్‌సభ సభ్యుడు

CBC 37107/13/0004/2627

ఈ కార్యక్రమాన్ని DD న్యూస్ ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి



# విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి.

## సీఎస్ రామకృష్ణారావు.

సిద్దిపేట ప్రజాకలం మే 9.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్న విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో విద్యా వారోత్సవాలు, ధాన్యం కొనుగోలు, రైతు నమోదు, జనగణన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ సంక్షేమ, వారం, రైతు వారోత్సవాల అనంతరం విద్యా వారోత్సవాలను ఈ నెల 11 నుంచి 17 వరకు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ఎస్సెస్సీ పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా శిబిరాలు, వర్క్‌షాపులు, బడిబాట కార్యక్రమాలు, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, జనగణనలో భాగంగా స్వీయ గణన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచి, వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని ఆదేశించారు. అవసరమైన గోనె సంచులు, లారీలు, హమాలీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు జరుగుతోందన్నారు. కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు లారీలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.


రైతు నమోదులో భాగంగా జిల్లాలో రైతుల వివరాల నమోదు కొనసాగుతోందని తెలిపారు. జనగణనలో భాగంగా ఈ నెల 10వ తేదీ వరకు స్వీయ గణనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరాలు నమోదు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నామని, 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇండ్ల గణన కోసం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించామని వెల్లడించారు. ఈ సమావేశంలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజా, డీఎం సివిల్ సప్లై గోపీకృష్ణ, డీఆర్‌డీఓ జయదేవ్ ఆర్య, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ రంగాల్లో విద్యార్థులకు నైపుణ్యాల శిక్షణ

## - కొత్తపల్లి పాఠశాల వేసవి శిబిరం విజయవంతం.

సిద్దిపేట ప్రజాకలం మే 09. రాయపోలు మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో గత 15 రోజులుగా నిర్వహించిన వేసవి శిబిరం విజయవంతంగా ముగిసిందని ప్రధానోపాధ్యాయులు నాగరాజు తెలిపారు. శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో యోగా, కరాటే, మండల మరియు వర్లీ ఆర్ట్స్, పేపర్ క్రాఫ్ట్, కంప్యూటర్, అబాకస్, హ్యాండ్‌రైటింగ్, మోటివేషన్ క్లాసులపై ప్రత్యేక శిక్షణ అందించారు. యోగా విభాగంలో నరేందర్ రెడ్డి, కరాటేలో సుధాకర్ మాస్టర్, వర్లీ ఆర్ట్స్‌లో హాసిని ఆర్ట్స్ గజ్వేల్ బృందం, పేపర్ క్రాఫ్ట్‌లో మంజుల, కంప్యూటర్ శిక్షణలో అనిత, అబాకస్‌లో బాలకిషన్, హ్యాండ్‌రైటింగ్‌లో రాజ నరేందర్ రెడ్డి, మోటివేషన్ క్లాస్‌లో కవిత శిక్షణ ఇచ్చారు. శిబిరం విజయవంతం కావడంలో దాతల సహకారం విశేషమని నాగరాజు తెలిపారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సామగ్రిని ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ఎన్ఆర్ఐ దంపతులు ఉడేం విజ య-మహిపాల్ రెడ్డి అందజేశారు. విద్యార్థులకు అల్పాహారం పంపిణీని మాజీ ఎస్‌డీసీ చైర్మన్ ఆంజనేయులు, అంజయ్య నిర్వహించారు. వేసవి శిబిరం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, కొత్త నైపు ణ్యాలు పెంపొందినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కల్యాణ్ సీన్ రిపీట్.. ప్రదీప్ స్పీడ్‌కు బ్రేక్!



సినిమా ఇండస్ట్రీలో సక్సెస్ అనేది ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఒక వెలుగు వెలిగిన హీరోకైనా ఏదో ఒక పాయింట్ దగ్గర బాక్సాఫీస్ స్పీడ్ తగ్గక తప్పదు. ఇప్పుడు సరిగ్గా ఇదే పరిస్థితి కోలీవుడ్ యంగ్ స్టార్ ప్రదీప్ రంగనాథన్‌కు ఎదురైంది. వరుసగా వంద కోట్ల గ్రాస్ వసూలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద తిరుగులేని జోరు మీద ఉన్న ఈ కుర్ర హీరోకు, ఒక సినిమా ఫలితం ఒక పెద్ద షాక్ ఇచ్చింది. టాలీవుడ్‌లో పవన్‌కల్యాణ్ వరుస శతకాల రికార్డుకు ఎలాగైతే బ్రేక్ పడిందో, ఇప్పుడు ప్రదీప్ కెరీర్‌లో కూడా అదే రిపీట్ అవ్వడం ట్రేడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పవన్‌కల్యాణ్ రీఎంట్రీ తర్వాత వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో, హరిహర వీరమల్లు, OG ఇలా వరుస సినిమాలతో వరుసగా వంద కోట్ల మార్కును దాటేశారు. కొన్ని సినిమాలకు టాక్ తేడా కొట్టినా సెంచరీ మాత్రం మిస్ కాలేదు. అయితే భారీ అంచనాలతో వచ్చిన 'ఉస్తాద్' మాత్రం ఆ మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోవడంలో విఫలమైంది. వరుసగా కొనసాగుతున్న సెంచరీ రికార్డులకు గబ్బర్ సింగ్ కాంబినేషన్ బ్రేక్ వేస్తుందని ఎవరు ఊహించలేదు. ఇక ఇప్పుడు ప్రదీప్ రంగనాథన్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. 'లవ్ టుడే'తో సెన్సేషన్ క్రియేట్ చేసిన ప్రదీప్, ఆ తర్వాత వచ్చిన డ్యూడ్, డ్రాగన్ సినిమాలతో కూడా వంద కోట్ల క్లబ్‌లో చేరిపోయాడు. హ్యాట్రిక్ హిట్స్ తర్వాత ఆయన రేంజ్ మారిపోతుందని అందరూ భావించారు. కానీ లేటెస్ట్ గా విడుదలైన LIK (లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ) మాత్రం ప్రదీప్ జోరుకు కళ్లెం వేసింది. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. 2040 బ్యాక్‌డ్రాప్‌లో టెక్నాలజీకి, ప్రేమకు మధ్య సాగే ఈ ప్రయోగం ప్రేక్షకులకు అంతగా కనెక్ట్ అవ్వలేదు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా కేవలం 60.47 కోట్ల గ్రాస్ దగ్గరే ఆగిపోయింది ట్రేడ్ వర్గాల అంచనా. దీనివల్ల ప్రదీప్ వరుసగా సాధిస్తున్న వంద కోట్ల రికార్డుకు బ్రేక్ పడినట్లయ్యింది. నిజానికి ప్రదీప్ రంగనాథన్ యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. ఆయన సినిమాల్లో ఉండే నేటివిటీ, కామెడీ టైమింగ్ ప్రేక్షకులకు బాగా అలవాటైపోయింది. అయితే 'LIK' విషయంలో జరిగిన తప్పు ఏంటంటే, కాన్సెప్ట్ కొత్తగా ఉన్నా దాన్ని ప్రజెంట్ చేయడంలో దర్శకుడు తడబడ్డాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంత పెద్ద స్టార్‌కైనా బాక్సాఫీస్ వద్ద పరాజయాలు సహజమే. పవన్‌కల్యాణ్ లాంటి సీనియర్ హీరోకే ఫ్లాపులు తప్పనప్పుడు, కెరీర్ మొదట్లోనే ఉన్న ప్రదీప్‌కు ఇదొక మంచి లెసన్ అని చెప్పాలి. ఈ ఒక్క సినిమాతోనే ప్రదీప్ క్రేజ్ తగ్గిందని చెప్పలేం. ఎందుకంటే ఆయనపై ఆడియన్స్‌లో ఇంకా నమ్మకం ఉంది. నెక్స్ట్ చేయబోయే ప్రాజెక్టుల విషయంలో స్క్రిప్ట్ సెలక్షన్‌పై మరింత ఫోకస్ పెడితే మళ్లీ ఫామ్‌లోకి రావడం ఆయనకు పెద్ద కష్టం కాదు. సినిమా రంగంలో ఒడిదుడుకులు సహజం, వాటిని దాటుకుని నిలబడటమే అసలైన సక్సెస్. మరి ప్రదీప్ రంగనాథన్ తన తదుపరి చిత్రంతో మళ్లీ వంద కోట్ల క్లబ్‌లోకి రీఎంట్రీ ఇస్తాడో లేదో వేచి చూడాలి.

# దిల్ ఖుష్ అంటూ అభిమానులను ఖుషీ చేసిన రకుల్..



టాలీవుడ్ చందమామ రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో తాజా ఫోటోలు పోస్ట్ చేసింది. అవి నెట్టింట సెగలు పుట్టిస్తున్నాయి. "ఆజ్ దిల్ షాయరానా హై" అంటూ ఈ బ్యూటీ షేర్ చేసిన పిక్స్ చూసి అభిమానులు ఫిదా అయిపోతున్నారు. వైట్ డ్రెస్సులో దేవకన్యలా మెరిసిపోతున్న రకుల్, తన అప్ కమింగ్ మూవీ 'పతి పత్ని ఔర్ వో 2' ప్రమోషన్లలో భాగంగా ఈ లుక్‌లో దర్శనమిచ్చారు. రకుల్ అందానికి నెటిజన్లు దిల్ ఖుష్ అయిపోతూ లైకుల వర్షం కురిపిస్తున్నారు. ఆ అదిరిపోయే ఫోటోషూట్ విశేషాలు మీకోసం.. రకుల్ ప్రీత్ సింగ్ ఎప్పుడూ తన ఫ్యాషన్ సెన్స్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తూనే ఉంటుంది. తాజాగా ఆమె ఆస్ట్రేలియన్ లేబుల్ 'బార్డోట్' రూపొందించిన వైట్ హాల్టర్-నెక్ రుచ్డ్ గౌనులో కనిపించింది. ఈ డ్రెస్ రకుల్‌కు ఒక రాయల్ లుక్‌ను ఇచ్చింది. ఈ ఫోటోలను చూస్తుంటే ఆమె ఏదో ఒక అందమైన కవితలా అనిపిస్తోందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తన ఇన్ స్టాగ్రామ్ లో ఈ పిక్స్ షేర్ చేస్తూ రకుల్ పెట్టిన క్యాప్షన్ కూడా అందరినీ ఆకర్షిస్తోంది. రకుల్ ధరించిన ఈ డ్రెస్ పేరు 'సోలానా మెష్ మాక్సీ డ్రెస్'. ఇది బాడీకి హత్తుకునేలా ఉండి, రకుల్ ఫిగర్‌ను మరింత అందంగా చూపిస్తోంది. ముఖ్యంగా మెడ దగ్గర ఒక ఎర్రటి గులాబీ ఆకారం ఉన్న డిజైన్ నేక్ కి సెట్ చేయడం హైలెట్‌గా నిలిచింది. దీనికి తోడు చేతికి ఉన్న స్టేట్‌మెంట్ రింగ్స్ ఆమె లుక్‌కు ఒక ప్రత్యేకమైన కళను తెచ్చాయి. తెల్లటి గౌనులో ఆ ఎర్ర గులాబీ మెరుపు రకుల్ అందాన్ని రెట్టింపు చేసింది.

# రేడియంట్ లుక్కులో రుక్మిణి.. గ్లామర్ లుక్ కి కొత్త నిర్వచనం!




చిత్ర పరిశ్రమలో హీరోయిన్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న వారిలో రుక్మిణి వసంత్ కూడా ఒకరు. 2024లో నిఖిల్ సిద్ధార్థ హీరోగా నటించిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమైన ఈమె.. తెలుగు ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ ఎప్పుడైతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్నారనే వార్త తెరపైకి వచ్చిందో అప్పటినుంచి రుక్మిణి వసంత్ పేరు బాగా వినిపించింది. దీనికి తోడు శివ కార్తికేయన్ హీరోగా నటించిన మదరాసి సినిమాలో హీరోయిన్గా నటించింది. ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలో అటు డైరెక్టర్ కూడా ఈమెపై ప్రశంసలు కురిపిస్తూ చేసిన కామెంట్లు ఈమెకు బాగా కలిసి వచ్చాయి. అయితే అటు తెలుగు ఇటు తమిళ్ రెండు భాషల్లో చేసిన తొలి చిత్రాలు డిజాస్టర్ గా నిలవడంతో నిరాశ వ్యక్తం చేసింది రుక్మిణి వసంత్. కానీ రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతారా చాప్టర్ వన్ చిత్రంతో ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. ఇందులో మొదట్లో సౌమ్యంగా కనిపిస్తూనే చివర్లో విలన్ గా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. అంతేకాదు కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టిని మించి తన అద్భుతమైన నటనను కనబరిచి అందరిని మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఈ ఒక్క సినిమా పాన్ ఇండియా క్రేజ్ ను అందించి పెట్టింది. ప్రస్తుతం ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న డ్రాగన్ సినిమాలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ఒకవైపు పాన్ ఇండియా ప్రాజెక్టులలో భాగమవుతూనే మరొకవైపు తన ఉనికిని చాటుకోవడానికి ఇటు సోషల్ మీడియాలో కూడా సంచలనం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఇక తాజాగా ప్రముఖ మ్యానిఫెస్టో మ్యాగజైన్ కవర్ పేజీ కోసం ఫోటో షూట్ నిర్వహించింది. ఈ ఒక్క ఫోటో ఫ్యాషన్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తోందని చెప్పవచ్చు. మ్యానిఫెస్టో మ్యాగజైన్ కవర్ పేజ్ కోసం షేర్ చేసిన ఈ ఫోటోలలో గులాబీ రంగు సీక్విన్ దుస్తులకు... పొడవాటి నల్లని జుట్టుపై అద్భుతమైన సాంప్రదాయ బంగారు హెయిర్ యాక్సెసరీస్ లను జత చేసింది. కళ్ళు మూసుకొని అటుగా తిరిగి జుట్టును.. జుట్టులో పొదిగిన బంగారు ఆభరణాలను చూపిస్తూ అచ్చం దేవకన్యలా కనిపించింది ఈ ముద్దుగుమ్మ. మరి కొన్ని ఫోటోలలో ఆలివ్ గ్రీన్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె... బంగారు ఉంగరాలు, బంగారు గాజులు ధరించి తలకు చెయ్యి పట్టుకొని తీక్షణంగా ఏదో చూస్తున్నట్టు ఫోటోలకి ఫోజులిచ్చింది. మొత్తానికి అయితే రుక్మిణి వసంత్ ఈ మ్యాగజైన్ కవర్ పేజీ కోసం ఇచ్చిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది అని చెప్పవచ్చు. రుక్మిణి వసంత్ విషయానికి వస్తే.. కన్నడ మాట్లాడే కుటుంబంలో 1994 డిసెంబర్ 10న జన్మించింది. ఈమె తండ్రి కల్నల్ వసంత్ వేణుగోపాల్ భారతదేశ అభ్యున్నత శాంతికాల సైనిక అలంకరణ అయిన అశోక చక్ర కర్ణాటక రాష్ట్రం నుండి అందుకున్న మొదటి వ్యక్తిగా సంచలనం సృష్టించారు. ఇకపోతే ఈమె రాయల్ అకాడమీ ఆఫ్ డ్రమాటిక్ ఆర్ట్స్ లో నటన పట్టా అందుకున్నారు.







# ఘనంగా హనుమాన్ దీక్ష స్వాముల భిక్ష కార్యక్రమం

గజ్వేల్, 09 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవల్లి సింగారం 7వ వార్డులో హనుమాన్ దీక్షా స్వాములకు భిక్షా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.స్థానిక కౌన్సిలర్ విష్ణువర్ధన్



రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వాములకు అన్నదాన సేవలు అందించి,వారి ఆశీస్సులు తీసుకున్నారు.భజనలు, మంత్రోచ్చారణల మధ్య వార్డు అంతటా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి పాల్గొని, స్వాములకు స్వయంగా భిక్షను సమర్పించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ దీక్షా స్వాములకు సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలతో,దీక్షా స్వాముల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు.ఈ భిక్షా కార్యక్రమం స్థానికంగా ఉన్న భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. స్వాముల రాకతో ఎర్రవల్లి సింగారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన గొడుగుపల్లి సర్పంచ్ మద్దెల వనజ.

సిద్దిపేట ప్రజాకలం మే 09.

గ్రామాభివృద్ధికి మౌలిక సదుపాయాలే పునాది అని గొడుగుపల్లి సర్పంచ్ మద్దెల వనజ అన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ



2బీహెచ్కే ప్రాంతంలో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తోందన్నారు. అభివృద్ధి పనులు పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మంచినుపల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, నాయకులు భాస్కర్, వార్డు సభ్యులు దుర్గని నర్సింలు, దుధేడ లక్ష్మి, సత్తా లింగం, మంత్రి కర్ణాకర్, నల్ల నరేష్, మద్దెల మల్లేశ్, తిరుపతి రెడ్డి, దుర్గని జీవయ్య, సురంపల్లి నాగరాజు, సురంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 09,(ప్రజా కలం)

మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి కాటేదన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి డివిజన్ బీజేపీ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చారిత్రాత్మకంగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్న ప్రధానమంత్రి కి రాజేంద్ర నగర్ నియోజక వర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ల నుండి పెద్ద ఎత్తున 30 బస్సులు 150 కార్లు 3000 పైగా జన సమీకరణతో బయలుదేరాలని ప్రతి ఒక్కరూ సమయం కల్లా వాహనాల వద్దకు చేరుకొని తరలివెళ్లి ఘన స్వాగతం పలకాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. అదే విధంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, బబ్లూ,రెడ్డి, పృథ్వీరాజ్, బొల్ల రామకృష్ణ, కృష్ణ జయంతి, అంజమ్మ,.షకీల్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.







# రాజకీయాల్లో ఎదగాలని ఆకాక్షించే వారికి పవర్ ప్లే పుస్తకం ఎంతగానో దోహదం చేస్తుంది

## -రాజకీయ వ్యూహకర్త, రచయిత రమాకాంత్ రావినూతల.

## రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐలో పవర్ ప్లే పుస్తకావిష్కరణ కార్యక్రమం

సుల్తాన్‌బజార్,మే 9 (ప్రజా కలం ప్రతినిధి)

బూత్ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు రాజకీయాల్లో ఎదగాలని ఆకాక్షిం చే వారికి పవర్ ప్లే పుస్తకం ఎంతగానో దోహదం చేస్తుందని రాజకీయ వ్యూహకర్త,రచయిత రమాకాంత్ రావినూతల పేర్కొన్నారు.ఈ మేరకు శనివారం రెడ్‌హిల్స్ ఎఫ్‌టీసీసీఐలోని సురానా ఆడిటోరియంలో ఆయన రచించిన ప్రజల నుం చి పీఠం వరకు అనే నినాదంతో పవర్ ప్లే పుస్తకాన్ని కంటెంట్ పర్యవేక్షకులు,మోటివేషనల్ స్పీకర్ శ్రీపాదరామ్ మదు నూరితో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ జెండా మోసే కార్యకర్తలు రాజకీయంలో ఎదగలేక రాజకీయాల నుండి తప్పుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలనే ఉద్దేశ్యంతో దేశంలో ఇప్పటి వరకు ఎవ్వరూ రచించని పుస్తకాన్ని తొలిసారి నాయకత్వాన్ని నిలబెట్టే మూడు స్థంభాలు ఇన్నర్ సర్కిల్, మెం టర్,కార్యకర్తలు పూర్తి స్థాయి వివరణతో పవర్ ప్లే పుస్తకాన్ని రూపొందించడం జరిగింద ని అన్నారు.గత 15 సంవత్సరాలుగా ఎన్నికల రాజకీయాల్లో,సుమారు 60 అసెంబ్లీ,9 పార్లమెంట్ నిజయోజకవర్గాల్లో వ్యూహకర్త గా పని చేసి అనేక అభ్యర్థుల విజయాల్లో తన వంతు పాత్ర పోషించిన అనుభవంతో 16 పుస్తకాలను రచించ డం జరిగిందని అన్నారు.రాజకీయ వ్యూహం,ఎన్నికల ప్రచారాలు,నాయకత్వం వంటి విభాగాల్లో అత్యధిక పు స్తకాలు రాసిన ఏకైక రచయితగా భారతదేశంలో గుర్తింపు పొందడం విశేషం.రాజకీయాల్లో వ్యూహకర్తగా ఎద గాలనే ఆకాంక్ష ఉన్న వారికి ఈ పుస్తకాలు మార్గదర్శకాలుగా నిలుస్తాయని అన్నారు.కంటెంట్ పర్యవేక్షకులు, మోటివేషనల్ స్పీకర్ శ్రీ పాదరామ్ మదునూరి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లోకి యువత అడుగు పెట్టా ల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.విఫలం అనేది అంతం కాదని,అది కొత్త ఆరంభానికి అవకాశం అనేది తన నమ్మకమని అన్నారు.రాజకీయ రం గంలోనూ,వ్యాపార రంగంలోనూ,వ్యక్తిగత జీవితాల్లోనూ వేలా ది మందిని ప్రేరేపించిందని అన్నారు.రచయిత రమా కాంత్ రావినూతల రచించిన పవర్ ప్లే పుస్తకంతో కార్య కర్తల నుండి రాజకీయ నాయకులుగా ఎదగేందుకు ఎంతగానో తోడ్పాటును అందిస్తుందని అన్నారు. చదువులేని వారు రాజకీయాల్లో ఏలుతున్నారని,గ్రాడ్యుయేట్స్ అయిన వారు రాజకీయాల్లోకి రావాల్సిన సమ యం ఆసన్నైమెందని అన్నారు.సమాచార సాంకేతిక రంగంలో దశాబ్దం పాటు అను భవనం కలిగిన తాను రేటి యువత రాజకీయాల్లో ఎదిగేందుకు ఆసక్తి ఉంటే శిక్షణ ఇస్తానని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో నికీలు గుండా,సీఎల్ చంద్రశేఖర్,కుమార్,రామ్ కళ్యాణ్,కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్జ్ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

## : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## - మౌలిక సదుపాయాలు, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్ కి ఆదేశాలు- నిమ్జ్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష.

సంగారెడ్డి, ప్రతినిధి మే 09:( ప్రజా కలం):

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (నిమ్జ్ ) పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, ఎక్విప్మెంట్‌ను పెంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్క్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మౌలిక వసతుల ఏర్పాట్లలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శనివారం కలెక్టర్ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వీరారెడ్డి తో కలిసి జహీరాబాద్ రెవెన్య డివిజనల్ అధికారి కార్యాలయంలో నిమ్జ్, పరిధిలోని భూముల అభివృద్ధి, సేకరించిన భూముల ప్రస్తుత స్థితి, పెండింగ్ సమస్యలు, స్వాధీనం చేసుకున్న భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు తదితర అంశాలపై టీజీఐఐసీ, నిమ్జ్, రెవెన్యూ మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు నిమ్జ్ భూముల మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు సేకరించిన భూములు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తిచేయాలని తెలిపారు.

సేకరించిన భూమిలో చుట్టు పూర్తి స్థాయిలో ఫెన్సింగ్ వేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీరారెడ్డి, జోనల్ మేనేజర్ విఠల్, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, రెవెన్యూ డివిజనల్ అధికారి దేవూజ, సంబంధిత మండలాల తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్ల పై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవు.

## -రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ.

## -రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు

## -రైతులు ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట కల్లాల్లోనే ధాన్యం ఆరబోసుకోవాలి.

## -- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.

సంగారెడ్డి ప్రతినిధి మే 9( ప్రజా కలం): సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జిల్లాలో కొంతమంది రైతులు, వ్యాపారులు రహదారులపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం సరిగా కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో రహదారులపై ధాన్యం ఆరబోసి రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిర్దిష్ట కల్లాల్లో లేదా వ్యవసాయ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే ఆరబోసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కోరారు.



# దళిత మాజీ సర్పంచ్‌పై కులం పేరుతో దాడి - కేవీపీఎస్ ఖండన

గజ్వేల్ నియోజకవర్గం:09 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం జంగంరెడ్డిపల్లి గ్రామంలో చిన్నపాటి విషయంపై గ్రామ పెద్దల సమక్షంలో



పంచాయతీ జరుగుతుండగా మాజీ దళిత సర్పంచ్ దుబ్బాక కుమార్, మర్కుక్ దేవదానం, మర్కుక్ మధులపై దాడి జరిగింది. అదే గ్రామానికి చెందిన బీసీ వర్గానికి చెందిన బోయిని పోషయ్య, బోయిని భాస్కర్, రుద్రారం గణేష్‌లు కులం పేరుతో దూషిస్తూ అందరూ చూస్తుండగానే చెప్పులతో కొట్టి అవమానించినట్లు బాధితులు తెలిపారు.ఈ ఘటనను కేవీపీఎస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు పోట్ట్లల్ల దాసు తీవ్రంగా ఖండించారు. జగదేవపూర్ మండలంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిత్యం దళితులపై దాడులు జరుగుతున్నాయి.దీంతో దళితులు ఆందోళనకు గురవుతున్నారు అని ఆయన పేర్కొన్నారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సోమవారం రోజున కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# పేద ప్రజల సొంతింటి కళ నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ముచర్ల గ్రామంలో ఇందిరమ్మ గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

మహేశ్వరం, మే 09,(ప్రజా కలం)

పేద ప్రజల సొంతింటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మహేశ్వరం



నియోజకవర్గం కందుకూరు మండలం ముచర్ల గ్రామంలో గల బేగారి కల్పన భర్త జంగయ్య ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బొక్క జంగారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి సరికొండ మల్లేష్, సీనియర్ నాయకులు ఇంజమూరీ రామచంద్ర రెడ్డి, ఇందిరమ్మ కమిటి అధ్యక్షుడు బొడ్డుని సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు, సిద్ధల శ్రీను, ఉప అధ్యక్షుడు గుడాల శ్రీను, సీనియర్ నాయకులు, ఎర్ర కృష్ణయ్య, రవీందర్ రెడ్డి,గడ్డం రామక్రిష్ణ రెడ్డి, చెగురి మల్లేష్, షాబాద నిరంజన్, కొషికే మహేష్, కొత్తపేట సురేష్, మెదరి అజయ్ కుమార్, గుడ్ల అంజయ్య, కోటిగని రాఘవేందర్, యాదయ్య ,పుల్లయ్య, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన ప్రేమ తల్లిదే

## -జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సౌజన్య.

సంగారెడ్డి ప్రతినిధి మే 9( ప్రజా కలం):

ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన ప్రేమ తల్లి ప్రేమ అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సౌజన్య అని కొనియాడారు.. మాతృ దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజలకు మాతృ ప్రేమ గురించి ఈ విధంగా వివరించారు.. ఆప్యాయత, అంతులేని మద్దతు ప్రతి రోజును మరింత వెలుగుతో, అర్థవంతంగా మారుస్తాయి. మీ ధైర్యం, దయ, త్యాగాలు మాటల్లో చెప్పలేనంతగా మాకు స్ఫూర్తినిస్తాయి.ఈ మదర్స్ డే సందర్భంగా, మీరు చేసే ప్రతి పనికీ మరియు మీరు అనే అద్భుతమైన వ్యక్తిత్వానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మార్గదర్శనం, నిస్వార్థ ప్రేమ అమూల్యమైనవని అన్నారు. మీకు ఎల్లప్పుడూ ఆనందం, ఆరోగ్యం, ప్రేమ కలగాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.





# కేంద్రమంత్రి బండి సంజయ్ కొడుకుపై పోక్సో కేసు!

**17 సంవత్సరాల బాలికపై ఆల్కహాల్ తాగించి అత్యాచారం!?**
**మొయినాబాద్ ఫామ్ హౌజ్ తో పాటు మరో రెండు ప్రాంతాల్లో జరిగినట్లు సమాచారం!**
**పెట్ బషీరాబాద్ పిఎస్ లో కేసు నమోదు**

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకుపై ఎటు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోక్సో కేసు నమోదు చేశారు.

17సంవత్సరాల బాలికపై ఆల్కహాల్ తాగించి పలుమార్లు అత్యాచారం చేసినట్లు సమాచారం. మొయినాబాద్ ఫామ్ హౌజ్ తో పాటు మరో రెండు ప్రాంతాల్లో బాలికపై బలవంతంగా అత్యాచారానికి ఒడిగట్టాడు. పేట్ బషీరాబాద్ పిఎస్ లో కేసు నమోదు చేయడంతో అసలు విషయం బయటపడింది. బాలిక బాధ భరించలేక రెండు సార్లు ఆత్మహత్యకు ప్రయత్నించింది. నిన్న అర్ధరాత్రి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో 6 గంటల హైడ్రామా చోటుచేసుకుంది. ఎట్టకేలకు కంప్లైంట్ తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో కోర్టును ఆశ్రయిస్తామని బాలిక తల్లిదండ్రులు చెప్పడంతో తప్పని పరిస్థితులు కేసు నమోదు చేశారు. FIR కాకుండా బండి సంజయ్ విశ్వప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ , డీజీపీ టేబుల్ ముందు పంచాయతీ నడిచినట్లు సమాచారం. కేసు పెట్టకపోతే కోర్టుకు వెళ్తామంటున్న బాలిక తల్లితండ్రులు మొండికేశారు. కేంద్ర మంత్రి కొడుకైతే పోక్సో కేసు పెట్టరా! FIR నమోదు చేయరా!?

కాంగ్రెస్ ప్రభుత్వం
బీజేపీ మంత్రిని కాపాడుతోందా!? పలు ప్రశ్నలు వెలుపడ్డాయి.

గతంలో ఉత్తరప్రదేశ్ నందు కూడా సంజయ్ కొడుకుపై కేసులు నమోదైనట్లు ఆరోపణలున్నాయి. అప్పట్లో మహీంద్రా యూనివర్సిటీలో తోటి విద్యార్థిపై దాడి చేసింది కూడా బండి కొడుకే అని నిర్ధారణ అయింది. ఆదివారం ప్రధాని మంత్రి మోడీ తెలంగాణ టూర్ కు ముందు బండికి సన్ స్ట్రోక్ ఇచ్చారని ప్రచారం జరుగుతుంది. బండి సంజయ్ కొడుకు భగీరథ్ కేసు నమోదు చేసినట్లు పేట్ బషీరాబాద్ సీఐ తెలిపారు.



## మైనారిటీ నాయకుల బహుకరణ వేళ.... మతసామరస్యం వెల్లి విరిసిన వేళ....

**హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యేకు చిరు కానుకను బహుకరించిన మైనారిటీలు**

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 – గాజులరామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ కి చెందిన మైనార్టీ నాయకులు ఫయాజ్ బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తాను స్వయంగా రూపొందించిన హనుమాన్ చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహుకరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

**- డీఎస్పీ శ్రీనివాసరావుకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ప్రతినిధుల విజ్ఞప్తి**






కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 9 ప్రజా కలం : గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసరావును బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు వారు శనివారం ఆయనతో పాటు సిఐ రాజారెడ్డి, ఎస్ఐ రాజులకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... బక్రీద్ సందర్భంగా గోవధ రెట్టింపు స్థాయిలో జరుగుతుందని, హిందువులు ఎంతో పవిత్రంగా భావించే గోవులను నిర్దాక్షిణ్యంగా, కర్కషంగా వధించి చట్టాన్ని యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి చోద్యం చూస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గోవధ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా గోరక్ష తులసీదాస్, త్రి ప్రఖండ సంఘటన మంత్రి వినోద్ కుమార్, ప్రతినిధులు భరత్, రాజు, పురుషోత్తం, సృజన్ గౌడ్, విష్ణు, సందీప్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ముంబైలో తెలుగమ్మాయి మరాఠీ యువకుడి సత్యశోధక పెండ్లి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 09:

లక్ష్మీకుమారి, ఉమాపతిరావు వడ్డి గార్ల కుమార్తె ఆశాకి ఆల్కా-అనిల్ పాలేకర్ల కుమారుడైన కునాల్ తో సత్యశోధక వివాహం వైభవంగా జరిగింది. ఈ పెండ్లి శుక్రవారం తూర్పు అంధేరి శివాయి హాల్లో సత్యశోధకుడు కిషోర్ కర్డక్ అధీనంలో కనువిప్పుగా నెరవేరింది. అనాడు జ్యోతిబా పూలే సామాన్య ప్రజలకు అర్థమయ్యే హేతువాద పద్యాలను రూపొందించిన అక్షరాల్ని కిషోర్ చదివారు. అందులో వధూవరులు అభిమానంతో, సమానత్వం, విశ్వాసం, ప్రేమ అనురాగాలతో జీవించాలని సభ ముఖాన వారిని శపథం చేయించారు. ఒకరినొకరు పూలమాలలు వేసుకున్నారు. హాజరైన సాక్షులు బంధుమిత్రులు అక్షంతలు కాకుండా వధూవరులపై పూలరేకులు వెదజల్లి అభినందించారు. లగ్నానికి సాక్షిగా ఉన్నవారు నూతన జంటకు ఎల్లపుడు అండగా ఉండాలని కిషోర్ కోరారు. వివాహాలు "సామాజిక ఒప్పందాలు"గా గురించ బడ్డాయని అయన ప్రబోధన చేశారు. చివర్లో జ్యోతిబా -సావిత్రిమాయి పూలే పోటోలకు ప్రేమజంట పూలమాలలు అర్పించారు. కట్నం లేని సత్యశోధక పెండ్లి కేవలం ఇరవై నిమిషాల్లో సంపన్నమైంది. ఇలాంటి ఆదర్శవంతమైన పెండ్లికి వధువు జేష్ఠ తండ్రి సీనియర్ అంబేద్కరైట్ వడ్డి సూర్యనారాయణ చొరవ తీసుకున్నందుకు జనం కృతజ్ఞతలు తెలిపారు. హాజరైన యువత ఇలాంటి లగ్నాలే చేసుకోవాలని స్టేజిపై నుంచి బహుజన మేధావి మూలనివాసి మాలజీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ముంబైలో తెలుగు మరాఠీల కలయికతో స్ఫూర్తినిచ్చే వివాహం సంపన్నమైంది.



# మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై ఉక్కు పాదం

**- గత నాలుగు నెలల్లోనే 3,510 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టివేత**
**- 508 మందికి జైలు శిక్ష, రూ.42.01 లక్షల భారీ జరిమాన - కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 9 ప్రజా కలం : మద్యం తాగి వాహనాల నడుపుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శనివారం ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ మాట్లాడారు... కామారెడ్డి జిల్లాలో మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై పోలీస్?శాఖ ఉక్కుపాదం మోపుతుంద న్నారు.

ఈ ఏడాది జనవరి 1 నుంచి మే 8 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంకన్? డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 3,510 మందికి కోర్టులు శిక్షలు విధించాయాన్నారు. వీరిపై మొత్తం రూ. 42.01 లక్షల భారీ జరిమానా విధించడమే గాక, 508 మందికి జైలు శిక్షలు వేయడం జరిగిందన్నారు. ఈ చర్యలు మద్యం సేవించి వాహనం నడిపే వారిపై పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. శిక్షల తీవ్రతను పరిశీలిస్తే 499 మందికి ఒక రోజు నుంచి ఐదు రోజుల వరకు జైలు శిక్షలు పడగా, నేర తీవ్రత ఎక్కువగా ఉన్న తొమ్మిది మందికి వారం నుంచి 15 రోజుల వరకు జైలు శిక్ష విధించారన్నారు. ఇద్దరు నిందితులకు ఏకంగా 31 రోజుల పాటు జైలు శిక్ష ఖరారైందని పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనం నడపడం అనేది కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, అది ప్రాణాలతో చెలగాటమాడడంతో సమానమని ఆయన హెచ్చరించారు. కేవలం జరిమానా కట్టి తప్పించుకోవచ్చనే భావన పూర్తిగా తప్పని స్పష్టం చేశారు. డ్రంకన్? డ్రైవ్కు పాల్పడిన వారిపై చట్టప్రకారం ఒక రోజు నుంచి నెల రోజుల వరకు జైలు శిక్షతో పాటు జరిమానాలు పడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా చేయడం పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.



# ఘనంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

గజ్వేల్ : 09 మే 2026( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో జర్నలిస్ట్ బాల్ రాజు గౌడ్ కుటుంబ సభ్యులతో స్వగృహంలో భక్తిశ్రద్ధలతో అహ్మదిపుర్ హనుమాన్ స్వామి మరియుస్థానిక భక్తులు గురుస్వామి భూపాల్ స్వామి ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం దిగ్విజయంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి కి కుటుంబ సభ్యులతో భక్తులు పంచామృతాలతో అభిషేకించి ఆకు పూజ, అష్టోత్తర శతనామావళి వంటి కార్యక్రమాలను కన్నుల పండుగ నిర్వహించారు. అనంతరం సామూహిక హనుమాన్ చాలీసా భక్త భజనలతో నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అల్పాహారం పాలు పళ్ళు వితరణ చేశారు. ఈ సందర్భంగా భూపాల్ స్వామి మాట్లాడుతూ హనుమాన్ స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ,హనుమాన్ మాలధారణ శ్రేష్టమని,యువత దైవభక్తి సేవా భావం కలిగి ఉండాలని దైవనామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని హనుమాన్ మాలధారణ వల్ల, కోరిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కుటుంబ సభ్యులు ఎల్లగౌడ్ బాలమణీ , బాల్ రాజు గౌడ్,రేణుకా,నరేశ్ గౌడ్, మానస,కృష్ణ గౌడ్,హనుమాన్ స్వామిలు కొండల్ రెడ్డి,ప్రభాకర్, మహేష్, నాగరాజు గౌడ్ ,పోశయ్య రాములు,స్వామి,శ్రీనివాసరెడ్డి, సాయి రెడ్డి,మల్లేష్ గౌడ్,రవీందర్,భరత్ గౌడ్, సంపత్,రమేష్,నాగేష్,నరేందర్, అరుణ్,బాలస్వామి సుమన్ సందీప్ అజయ్ అరుణ్ కృషి క్ తదితరులు పాల్గొన్నారు

# మరో 36రోజులు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

**నేరుగా సమస్యలు పరిష్కరిస్తున్న అధికార యంత్రాంగం**
**క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలి**
**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం, మే 09,(ప్రజా కలం)

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మొదలై నేటికి 63 రోజులు పూర్తయిందని కె ఎల్ ఆర్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 99 రోజుల బృహత్తర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.



సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న పలు సంక్షేమ పథకాలతో పాటు అధికారులు క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ... వైద్య, విద్య, సాగు, పారిశుద్ధ్యం, రోడ్డు భద్రత, మహిళా సాధికారత పలు అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని అధికార యంత్రాంగాన్ని కె ఎల్ ఆర్ కొనియాడారు. ప్రజలు సైతం సమస్యలను నేరుగా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సదస్సులో వివరిస్తున్నారని లక్ష్మారెడ్డి అన్నారు. మరో 36రోజుల పాటు కొనసాగే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా నేరు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి



# ఓటరు జాబితాలో తప్పులు లేకుండా నాయకులు, బిఎల్ఏలు అప్రమత్తతో పనిచేయాలి:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 127- రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి ఆదర్శ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో Special intensive Revision (SIR) పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై Special intensive Revision (SIR) కార్యక్రమ నిర్వాహణ, పాటించవలసిన నియమ, నిబంధనలు, సర్ కార్యక్రమ ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....2002 జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం అద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ SIR కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు, డూప్లికేట్ ఓట్లు, పర్మినెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులు లేని పేర్లతో ఉన్న ఓట్లను గుర్తించడం, కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, ఇంకా ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు, బిఎల్ఏలు, సంక్షేమ సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్స్, యువత ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుంటూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలనేలా పనిచేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్ఏలు అప్రమత్తతో పనిచేయాలన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంకై చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ బలోపేతానికి మరింత ప్రజల్లోకి ఎలా దూసుకువెళ్లాలనే కార్యాచరణను వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com